


సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
శనివారం 4 అక్టోబర్ 2025
పేజీలు 16

# పంచాయతీల్లో ఆడిట్ అధికారుల కాసుల కక్కుర్తి




- తిరుపతి జిల్లాలో 774కు పైగా గ్రామ పంచాయతీలు
- పలు పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం
- పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఎన్నికల కమిషన్
- జమా ఖర్చులు చూసుకుంటున్న పంచాయతీ అధికారులు
- సందట్లో సడేమియా అంటూ ఆడిటర్ల చేతివాటం
- తప్పనిసరిగా చెల్లించుకుంటున్న కార్యవర్గాలు
- హడావుడిగా గ్రామ పంచాయతీ కార్యాలయాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో దాదాపు 774కు పైగా గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొన్ని గ్రామ పంచాయతీలు మినహాయించి అన్నింటికి ఎన్నికలు జరిగి కార్యవర్గాలు కొనసాగుతున్నాయి. వీటి కాలపరిమితి ఏప్రిల్-2026తో ముగియనుంది. ఎన్నికల కమిషన్ పంచాయతీల ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలని జనవరి-2026లో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికారుల్లో కదలిక మొదలైంది. ముఖ్యంగా జిల్లాలోని పలు పంచాయతీల్లో నిధుల దుర్వినియోగమైందన్న ఆరోపణలున్నాయి. వాటి కార్యవర్గాలతో పాటు అధికారులకు కూడా ఇప్పుడు ఎన్నికల ప్రకటనతో చెమటలు పడుతున్నాయి. వారు తాము చేసిన దుర్వినియోగం బయటపడకుండా ఆడిట్ అధికారులు అడిగినంత ఇస్తూ రికార్డులు పక్కాగా ఉన్నట్లు చూపించుకునేలా నానా తంటాలు పడుతున్నారు. ఇదే అవకాశం అనుకుంటూ ఆడిట్ అధికారులు కూడా కాసులు పుచ్చుకుని నిధుల వ్యయం సక్రమంగా జరిగిందని చూపిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**హడావుడిగా.. ఆడిట్..!** జిల్లాలోని గ్రామ పంచాయతీలకు కార్యవర్గాలు 2021వ సంవత్సరంలో అంటే గత

మిగతా 2లో

## శాస్త్రోక్తంగా తిరుమలేశుని శ్రీచక్ర తిరుమంజనం

- పుష్కరిణి స్నానంతో తన్మయత్వం చెందిన భక్తులు
- చక్రస్నానంతో ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన గురువారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీవారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు.



అంతకుముందు తెల్లవారు జామున 3 నుండి 6 గంటల వరకు స్వామివారికి పల్లకీఉత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 6 నుంచి 9 గంటల నడుమ భూవరాహస్వామి ఆలయం ముఖమండపంలో శ్రీదేవి, భూదేవిసమేత మలయప్ప స్వామి వారికి, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం నిర్వహించారు.



ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుష సూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, నారాయణ సూక్తం వంటి పంచసూక్త మంత్రములు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను టీటీడీ వేద పారాయణదారులు పారాయణం చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్ప

మిగతా 8లో

## ధ్వజావరోహణంతో ముగిసిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో తొమ్మిదిరోజులు జరిగిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు గురువారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. రాత్రి 7 గంటలకు బంగారు తిరుచ్చిఉత్సవం జరిగింది. అనంతరం ధ్వజావరోహణంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## శ్రీవారి బ్రహ్మోత్సవాలు సమష్టిగా విజయవంతం

- టీటీడీ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి హర్షం
- టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తుల ప్రశంస
- టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు, సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీలోని అన్ని విభాగాలు సమష్టిగా, సమన్వయంతో సేవలందించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. టీటీడీ సిబ్బంది సంయమనంతో, ప్రణాళికబద్ధంగా, సీనియర్ అధికారుల పర్యవేక్షణలో సేవలందించారని తెలిపారు. టీటీడీ ఏర్పాటు చేసిన సౌకర్యాలపై

మిగతా 8లో

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు

- బగ్గుమన్న ప్రజా సంఘాలు
- సంఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు ఆరా
- దుండగులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదన్న ఎమ్మెల్యే థామస్
- నిందితులను కఠినంగా శిక్షించాలంటూ మాజీ డిప్యూటీ సీఎం ఆందోళన
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

4లో



# పంచాయతీల్లో ఆడిట్ అధికారుల కాసుల కక్కుర్తి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ హాయంలో ఏర్పడ్డాయి. ఐదు సంవత్సరాల కాలపరిమితి అనుసరించి 2026లో ఇవి ముగిసిపోనున్నాయి. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ నడుము బిగించింది. ఇటీవలే ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ.. స్థానిక ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు చేయాలని, తీసుకోవాల్సిన చర్యల గురించి షెడ్యూలు ప్రకటించింది. ఎన్నికల షెడ్యూలు విడుదల అయినట్లుగా గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. వీటన్నిటినీ మించి పంచాయతీల కార్యవర్గాలు, అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది. ముఖ్యంగా నిధులు దుర్వినియోగం అయ్యాయన్న ఆరోపణలు ఉన్న పంచాయతీల కార్యవర్గాల సంగతి సరేసరి. ఆయా పంచాయతీలకు అధికారులుగా ఉంటూ నిధుల దుర్వినియోగంలో తమవంతు పాత్ర పోషించిన అధికారుల గుండెల్లో కూడా ఎన్నికల ప్రకటనతో జ్వరం ప్రారంభమైంది. దీంతో వారు తమ పంచాయతీలకు సంబంధించి లెక్కాపక్కా ఆమోదం పొందేందుకు ఆడిట్ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తమ గ్రామ పంచాయతీల రికార్డులు పక్కాగా ఉన్నాయని, నిధుల వ్యయం సక్రమంగా జరిగిందని సర్టిఫికేట్లు పొందేందుకు నిధుల దుర్వినియోగం జరిగిన గ్రామ పంచాయతీల కార్యవర్గాలు, అధికారులు నానా తంటాలు పడుతున్నారు. దీనికై వారు ఆడిట్ అధికారులు అడిగినంత సమర్పించుకునేందుకు కూడా వెనుకాడడం లేదు.

**సందట్లో సడేమియా అంటూ ఆడిటర్ల చేతివాటం...**

తిరుపతి జిల్లా ఆడిట్ అధికారి ఆధ్వర్యంలో ఆడిట్ విభాగం నడుస్తోంది. ఆయన క్రింద సీనియర్ ఆడిటర్లతో పాటు అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్లు ఆడిట్ విధులు నిర్వహిస్తున్నారు. వీరికి గ్రామ పంచాయతీలు విభజించబడ్డాయి. దీంతో సంబంధిత ఏఏఓ లు గ్రామ పంచాయతీల ఆడిట్ నిర్వహించడం జరుగుతోంది. ప్రతి సంవత్సరం ఆడిట్ సమయంలో గ్రామ పంచాయతీ అధికారులు, కార్యవర్గాలు ఆడిట్ అధికారులకు ఎంతో కొంత సమర్పించుకుని ఆడిట్ సర్టిఫికేట్లు పొందడం జరుగుతోంది. ఒక్కో పంచాయతీకి ఈ మొత్తం రూ 50 వేలు నుంచి రూ1 లక్ష వరకు ఉన్నట్లు సమాచారం. మేజర్ గ్రామ పంచాయతీలు అయితే మరికొంత ఎక్కువ సమర్పించుకుని ఆడిట్ చేయించుకోవాల్సి వస్తోంది. నిధుల దుర్వినియోగం జరిగిన పంచాయతీలు ఆడిట్ అధికారులు అడిగినంత సమర్పించడం, నిధుల దుర్వినియోగం జరగని గ్రామ పంచాయతీల పాలిటశాపంగా మారుతోంది. ఆడిట్ అధికారులు నిధుల దుర్వినియోగం జరిగిన గ్రామ పంచాయతీల నుంచి వసూలు చేస్తున్న అధికమొత్తం తరహాలో తమను కూడా చెల్లింపులకు డిమాండ్ చేస్తున్నట్లు వారు వాపోతున్నారు. ప్రభుత్వం నుంచి నిధుల విడుదలే గగనంగా మారిన నేపథ్యంలో ఆడిట్ అధికారులు ఎక్కువ మొత్తాన్ని డిమాండ్ చేయడాన్ని వారు తట్టుకోలేకపోతున్నారు. ఆడిట్ చేయించకపోతే ప్రభుత్వం దృష్టిలో దోషిగా మిగిలే ప్రమాదం ఉంది. అంతేకాకుండా చట్టపరమైన చర్య లకు కూడా ఆస్కారం ఏర్పడుతుంది. ఆర్థిక సంఘాల నిధులు సరైన సమయంలో విడుదలకాక గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం తాము బయట వడ్డీలకు మొత్తాలు తెచ్చి గ్రామాభివృద్ధికై వినియోగించి ఆర్థిక సంఘం నిధులు వచ్చిన తరువాత జమచేసుకోవడం జరుగుతోందని పలువురు పంచాయతీల కార్యవర్గాలు, అధికారులు తెలియజేశారు. వడ్డీ రూపంలో తామెంతో నష్టపోతున్న నేపథ్యంలో ఆడిట్ అధికారుల గొంతెమ్మ కోరికలు తమకు భారంగా పరిణమిస్తున్నాయని వారంటున్నారు. కొన్ని గ్రామ పంచాయతీల నుంచి ఆడిట్ అధికారులు రూ:2 లక్షల నుంచి రూ :లక్షల వరకు డిమాండ్ చేశారంటే ఆడిట్ విభాగం దాహం ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. ఇదిలా ఉండగా పలువురు ఏఏఓలు అసలు గ్రామ పంచాయతీలకు ఆడిట్ నిమిత్తం వెళ్లకుండానే ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని వారి ద్వారా ఆడిట్ చేయి స్తూ పంచాయతీల నుంచి ఫలాలు పొందుతూ పనిచేసిన ప్రైవేట్ వ్యక్తులకు పం చాయతీకి ఇంత మొత్తం అని చెల్లించి పబ్బం గడుపుకుంటున్నారన్న ఆరోపణలు కూ డా వెల్లువెత్తుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన నేపథ్యంలో పంచాయతీ కార్యవర్గాలు, సంబంధిత అధికారులు ఆడిట్ కోసం తొందర పడడం కూడా ఆడిట్ అధికారులకు కాసుల పంటగా మారింది.

## దగ్గుబాటి పురందేశ్వరి దంపతులకు వీడ్కోలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు, మాజీ బిజెపి రాష్ట్రఅధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, వెంకటేశ్వరరావు దంపతులు తమ కుటుంబ సభ్యులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకి విచ్చేశారు. తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయంలో వారికి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప వారి తనయుడు తరుణ్ పురందేశ్వరి దంపతులకు శ్రీకాళహస్తి ప్రసిద్ధిగాంచిన కలంకారి వస్త్రముతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.



## కూటమి పరిపాలనలో సంక్షేమ పథకాలు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో గ్రామసభలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో మీ ద్వారా తెలుసుకోవడానికి ప్రజలతో గ్రామ సభలు నిర్వహిస్తున్న జవాబుదారి ప్రభుత్వం చంద్రబాబునాయుడుదన్నారు. మీ ద్వారానే విషయాలన్నీ తెలుసుకొని సంవత్సర అభివృద్ధికి సంబంధించిన విషయాలని ప్రభుత్వానికి తెలియపరిచే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నది ప్రస్తుత ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రిని సన్మానించిన పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి లోకనాథన్ మురుగన్ ను రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ దేశం ప్రాచీన కాలం నుంచి ఆరోగ్య శాస్త్రం కళలు చేనేత శిల్పకళల ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచిందని చెప్పారు. ఈ గొప్ప వారసత్వాన్ని కొనసాగించేందుకు ప్రధాని మోదీ మేడ్ ఇన్ ఇండియా లోకల్ టూ గ్లోబల్ నినాదాలతో స్వదేశీ ఉత్పత్తుల ప్రాధాన్యత ను పెంచుతున్నారని కొనియాడారు.



## ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఇంటర్ విద్యామండలి ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. 23న ఫస్ట్ ఇయర్ పరీక్షలు, 24వ తేదీన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు ప్రారంభమవుతయాని వెల్లడించారు. ఈ మేరకు సాధారణ, ఒకేషనల్ కోర్సులకు సంబంధించి టైమ్ టేబుల్ విడుదల చేశారని వెల్లడించారు.

## మహేశ్వరి స్టోన్ క్రషర్ సీజ్

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తాటిపర్తి రెవెన్యూలో జిల్లా అధికారులు స్టోన్ క్రషర్ సీజ్ చేశారు. అక్టోబర్ 3 వతేది సర్వే నంబర్ 129 తాటిపర్తి మహేశ్వరస్టోన్ క్రషర్స్ టి.మహేశ్వర నాయుడుకి 18.04.2007 తేది మంజూరు చేయబడిన రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ క్వారీ లేజుకు సంబంధించి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఫిర్యాదు చేయగా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి ఆర్డిఓ, జిల్లా గనులు భూగర్భ సఖ అధికారి తిరుపతి, వారి సిబ్బంది, జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ, తిరుపతి, సిబ్బంది, తాహసిల్దారు, తొట్టంబేడు మండలం, సిబ్బంది ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీ సర్వే నిర్వహించగా తనకు లీజు మంజూరు చేయబడిన సర్వే నెంబర్ 129లో కాకుండా ఏపీఐఐసీ మంజూరైన భూమిలో సర్వే నెంబర్ 212, తాటిపర్తి గ్రామంలో దాదాపుగా 10 మీటర్లు లోతు వరకు త్రవ్వకాలు గుర్తించి ఆ ప్రదేశం నుండి 1,10,539 రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ అక్రమంగా త్రవ్వకాలు గుర్తించి, రవాణా చేసిన మహేశ్వర స్టోన్స్ క్రషర్స్ యజమాని మహేశ్వర నాయుడు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ క్వారీలీజు 30-06-2014న రద్దుచేడం జరిగిందని తెలిపారు.



## టైంస్కేల్ టెక్నికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల టైం స్కేల్ టెక్నికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ అసోసియేషన్ నాయంకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం శాప్‌చైర్మన్ రవి నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన తప్పకుండా అన్ని సమస్యలు పరిష్కారమయ్యేలా షేర్లు తీసుకుంటామని హామీ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్‌ను వారు ఘనంగా సన్మానించి సత్కరించారు. శాప్ చైర్మన్‌ను కలిసిన వారిలో ఎం సురేష్ బాబు ఈ సోమశేఖర్, ఆదికేశవ నాయుడు, ఎస్.అనిల్ కుమార్, ఎస్ రాజశేఖర్, దామోదర్ రెడ్డి, ఇతర టెక్నికల్ సభ్యులు ఉన్నారు.



## అపోహలు, ఊహాగానాలను నమ్మకండి

### జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్:** వివిధ రాష్ట్రాలలో బాంబులు పెట్టినట్లుకొన్ని ఈమెయిల్స్ ద్వారా బెదిరింపులు అందుతున్నాయి. ఇటీవల, తిరుపతి జిల్లాకి కూడా ఇలాంటి బెదిరింపు ఈమెయిల్ వచ్చింది దీని నేపథ్యంలో, జిల్లా పోలీసులు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయబడినవి. ఈ మెయిల్స్ సమాచారంపై కేసు నమోదు చేసి, తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దు. అపోహలు, ఊహాగానాలను నమ్మకండని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.



## తిరుపతి ప్రజలందరినీ అమ్మవారు చల్లగా చూడాలి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కరుమరి అంబికాదేవి అమ్మవారి ఆశీస్సులతో తిరుపతి నగరంలోని ప్రజలంతా సుఖ సంతోషంగా చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ పి భువన్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవి శరవన్నవ ఉత్సవాలలో భాగంగా చివరి రోజు గురువారం దాసరి మఠంలోని కరుమారి అంబికాదేవి ఆలయంలో అమ్మవారిని టిడిపి నేత భువన్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువతో సత్కరించారు. అనంతరం భక్తులకు భువన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుమారస్వామి, భాస్కర్, స్వాతి, మోహన, కోటి, విజయ్‌కుమార్, మునుస్వామి పాల్గొన్నారు.



## కిరణా షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం,బల్లవోలు గ్రామంలో దువ్వూరు తపస్విరెడ్డి అనే పేరు గలిగిన కిరణా షాపును గురువారం గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రారంభం చేసి,యజమాని అయిన శైలజకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా దువ్వూరు తపస్వి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. షాపు పెట్టుకొనేందుకు స్థలం ఇచ్చిన దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డికి, షాపును ప్రారంభం చేసి ప్రోత్సహించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు శైలజ ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి,ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి, మండల మహిళా అధ్యక్షురాలు నెలటూరు సుప్రజ, జానకిరామిరెడ్డి, చెరుకూరి పద్మజ, వెంకటకృష్ణయ్య పాల్గొన్నారు.



## కొండాపురం సచివాలయం తనిఖీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి ప్రసాద్ శుక్రవారం కొండాపురం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయానికి సంబంధించిన రికార్డులు, సచివాలయ సిబ్బంది యొక్క హాజరు పట్టిక తనిఖీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సచివాలయానికి వచ్చేటటువంటి ప్రజానీకానికి మెరుగైన సేవలు అందించాలని అలా కాని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం తీసుకురావద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో తో పాటు పంచాయతీ కార్యదర్శి శిరీష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పేద విద్యార్థినికి డ్రీమ్ ఇండియా చేయూత

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రతిభావంతురాలైన నిరుపేద విద్యార్థినికి డ్రీమ్ ఇండియా ఫౌండేన్ ఆర్థిక చేయూత అందించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సిఎం ఎ(కాస్ట్ మేనేజ్మెంట్, అకౌంటెన్సీ) చదువుచున్న ప్రతిభావంతురాలైన పేద విద్యార్థిని యస్వినికి బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ 1989 బ్యాచ్ విద్యార్థులు " అందరికోసం " పేరుతో ఏర్పాటు చేసిన సంస్థ ద్వారా విద్యాభివృద్ధికి సహకారం అందించాలని సంకల్పించారు. "అందరికోసం" సంస్థ సంకల్పానికి బొమ్మిరెడ్డి తన సహకారం అందించారు. బొమ్మిరెడ్డి సురేంద్ర రెడ్డి సహకారంతో ఆయన చేతులు మీదుగా విద్యార్థినికి అందరికోసం సంస్థ ద్వారా ల్యాప్ టాప్‌ను అందించడం జరిగింది.




## దోషులను కఠినంగా శిక్షించాలి-టిడిపి రాస్తారోకో

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవళంపేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వెదురుకుప్పం క్లస్టర్ఇంచార్జ్ మోహన్ మురళి ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపట్టారు. దేవలంపేటలో శుక్రవారం మండలంలోని టిడిపి నాయకులతో కలిసి రాస్తారోకో చేపట్టారు. రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి అయినటువంటి అంబేద్కర్‌ను కించపరచడం సబబుకాదన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీటీడీ జేఏసీ ఆధ్వర్యంలో 3వేల మందికి అన్నదానం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా..గురువారం స్థానిక అలిపిరి గరుడ సర్కిల్ నందు టిటిడి సంయుక్త కార్యాచరణ సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో మూడు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జేఏసీ అధ్యక్షుడు కె.ఆంజనేయులు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అనే సూక్తిని నమ్మి తాము ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో జేఏసీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ భరత్ (పద్మావతి హృదయాలయ), గౌరవసలహాదారు మోహన్‌రాజ్, వెంకటరత్నం, బెల్లం ప్రసాద్, మల్లం విజయ్‌కుమార్ రెడ్డి,శివకుమార్, వెంకటేశ్వర్లు, అశోక్, గజేంద్ర, సురేష్, క్రాంతిలతోపాటు టిటిడి జేఏసీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## ఏర్పేడు మండలంలో జిఎస్టిపై అవగాహన

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం ఏర్పేడు పంచాయతీలో జీఎస్టీ 2-0 గురించి ఏఏ వస్తువులు మీద పన్నులు తగ్గినవో ప్రజలకు షాప్ యజమానులకు వివరించిన ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి, గుణాయాదవ్, క్రిష్ణవేణి, మహేష్‌రెడ్డి, రాచటి సుబ్రహ్మణ్యం, మునెయ్య సుబ్రహ్మణ్యం, నారాయణ, మనోహర్ నాయుడు పాల్గొన్నారు.



# గాంధీజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ నివాళులు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని తిరుపతి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి తిరుపతి నగరపాలక కమిషనర్ నారాపురెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను రెండు వారాలు నిర్వహించుకోవాలని తెలిపారన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ప్రతి నెలలో మూడో శనివారం స్వచ్ఛత అంశాలలో ఒక కొత్త అంశం తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించి గ్రామాలను, నగరాలను స్వచ్ఛమైన పరిశుభ్రమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దాలీ అనేది కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 1235 క్లీన్లీనెస్ టార్గెటెడ్ యూనిట్ లను గుర్తించి ఇందులో 835 క్లియర్ చేయడం జరిగిందని, ఇందులో సుమారు 40 వేల మంది ప్రజలు పాల్గొన్నారనీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5650 స్వచ్ఛత ర్యాలీలు నిర్వహించుకున్నామని, 404 పబ్లిక్ స్థలాలను 1800 మంది ప్రజలు పాల్గొని శుభ్రపరచడం జరిగిందని తెలిపారు. 140 హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరిగిందన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పనిచేస్తున్న మున్సిపాలిటీ, శానిటేషన్ వర్కర్లుకు వారి ఆరోగ్యం దృష్ట్యా వారికి పీపీఈ కిట్లను మున్సిపాలిటీ పంచాయతీ శాఖల నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 2న స్వచ్ఛత అవార్డులను ప్రధానం చేయాలని ప్రభుత్వం అనుకున్నదని అయితే విజయదశమి కారణంగా ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 6వ తేదీకి వాయిదా వేశారన్నారు. ఇందులో ఎన్జీవోలు, గవర్నమెంట్ అధికారులు ఇతర ప్రజలు ఎవరైతే వివిధ స్వచ్ఛత అంశాలపై విశేష సేవలు కనబరిచారో వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేయనున్నారన్నారు. ఇటీవల తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును స్వచ్ఛమైన నగరాలలో భాగంగా ప్రెసిడెంట్ చేతులు మీదుగా తిరుపతికి రావడం జరిగిందని గుర్తు చేస్తూ.. రాష్ట్రంలోనే తిరుపతిని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దడానికి తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఆ శాఖ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. గత పది రోజులు పాటు శ్రీవారి బ్రహ్మోత్సవాలను టీటీడీ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అందరికీ జిల్లా యంత్రాంగం తరుపున కృతజ్ఞతలు అని తెలిపారు.

## మహాత్మా గాంధీ ఆశయాలు దేశానికి ఆదర్శం

**గూడూరు, మేజర్ న్యూస్:** భారతీయుల స్వాతంత్రం కోసం పోరాటం చేసి సాధించి ప్రాణ త్యాగం చేసిన మహానీయుడు మహాత్మాగాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలని తిరుపతి మాజీపార్లమెంటు, బిజెపి నాయకులు డాక్టర్ వరప్రసాదరావు పేర్కొన్నారు. గురువారం గూడూరు రెండో పట్టణం బిజెపి కార్యాలయంలో మహాత్మా గాంధీ, భారతదేశ మాజీ ప్రధాని లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బిజెపి అర్బన్ మండల అధ్యక్షులు దయాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లాల్‌బహదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిల్లో ఒకరు భారతదేశ స్వాతంత్ర్య సమరంలో ముఖ్యులు కాగా మరొకరు స్వతంత్ర భారతావనిలో ముఖ్యమైన నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ నెంబర్, మాజీ టౌన్ బిజెపి అధ్యక్షులు.. ఆరికట్ల బాలకృష్ణ నాయుడు. టౌన్ ఉపాధ్యక్షులు... ఐ సురేష్ బాబు, జీవీ నాయుడు, గుమ్మడి శ్రీనివాస్ యాదవ్, టౌన్ ప్రధాన కార్యదర్శులు పరుచూరి బాలకృష్ణ గౌడ్, ఎం రవీంద్రబాబు, టౌన్ ఓబీసీ.. కటికాల సురేష్, నగర యువమోర్చా సిహెచ్ శివ, నగర కోశాధికారి సిహెచ్ నిరంజన్. ఎస్సీ మోర్చా ఎస్సీ మోర్చా దట్టం మధుసూదన్, ఇంద్ర వర్ధన్, బిజెపి నాయకులు మన్యం శ్రీనివాస్ రావు, సుబ్రహ్మణ్యం, పరమేష్, ఎస్.కె అక్బర్ బాషా, ఎస్ కే అల్లా బక్షు. పాల్గొన్నారు.



## దుర్గాదేవికి పుష్పాలంకరణ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దుర్గాదేవికి శుక్రవారం పుష్పాలంకరణ చేశారు. శరన్నవరాత్రి దసరా ఉత్సవాల్లో అమ్మవారు ప్రతిరోజూ ఒక్కో అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ముగియగానే అమ్మవారికి శాంతి అభిషేకాలు నిర్వహించారు. మహిషిని సంహరించిన అమ్మవారు శాంతి స్వరూపిణిగా మారిన సందర్భంగా అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో విశేష అలంకరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.



# ప్రజాప్రతినిధుల ముసుగులో జరిగిన నియామకాలను ఖండిస్తున్నాం


### ఏపీఈసీఈఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రజా ప్రతినిధుల ముసుగులో జరిగిన నియామకాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ఎంప్లాయిస్ అసోసియేషన్ (3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ అన్నారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కారుణ్య నియామకాల కోసం మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఇప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పుత్తూరు, నాగలాపురం, ఐరాల, సోమల, మహాదేవ మంగళం పరిధిలో అనేక కుటుంబాలు గంపెడాశలు పెట్టుకుని ఎదురు చూస్తున్నప్పటికీ అధికారులు అన్ స్కిల్డ్ నియామకాలను కారుణ్య కుటుంబాలకు ఇవ్వకుండా, ప్రజా ప్రతినిధుల ముసుగులో ఇతరులకు నియామకాలు చేయడం దుర్మార్గమన్నారు. తాజాగా 220కెవి సబ్‌స్టేషన్ చిత్తూరులో చేపట్టిన నియామకం కూడా ఈ తరహా అన్యాయానికి నిదర్శనమని మండిపడ్డారు. రోడ్డున పడ్డ కార్మికుల కుటుంబాలను పక్కనపెట్టి రాజకీయ ఒత్తిడితో అనర్హులను నియమించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. కావున తక్షణం మృతుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు మంజూరు చేసి పెండింగ్ కేసులను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం అలాగే విద్యుత్ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని 3045 అసోసియేషన్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.



# భక్తుల సూచనలను బోర్డు దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయాలు తీసుకుంటాం

## - టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్



**తిరుమల, మేజర్ న్యూస్:** అడ్వాన్స్ బుకింగ్ విధానాన్ని 3 నెలల నుండి 1 నెలకు తగ్గించాలని ఎక్కువమంది భక్తులు కోరుతున్నారని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. తిరుమలలోని స్థానిక అన్నమయ్య భవన్ లో నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు రెండవసారి శ్రీవారి సన్నిధిలో ఈవోగా అవకాశం ఇవ్వడం తన అదృష్టం అన్నారు .ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాలు శ్రీవారి అనుగ్రహంతో విజయవంతమైందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బంది, సేవకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఏర్పాటు చేసిన సౌకర్యాలపై భక్తులు 100 శాతం సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. మాడవీధులలోని గ్యాలరీల్లో షెడ్లు ఏర్పాటు చేయాలని ఎక్కువ మంది భక్తులు సూచించడంతో, అధునాతన టెక్నాలజీతో షెడ్ల నిర్మాణంపై ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించినట్టు ఈవో వెల్లడించారు. వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాలకు గ్యాలరీల్లో షెడ్లు సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈసారి డయల్ యువర్ ఈవో ద్వారా మొత్తం 23 మంది భక్తులు సూచనలు ఇచ్చారు. అంగప్రదక్షిణం టోకెన్లను మరోసారి ఆఫ్లైన్ విధానంలో కేటాయించాలని భక్తులు కోరుతున్నారని అన్నారు. అలాగే ఆలయ సేవల కోసం ఉన్న అడ్వాన్స్ బుకింగ్ వ్యవధిని 3 నెలల నుంచి 1 నెలకు తగ్గించాలని చాలా మంది అభ్యర్థించినట్టు తెలిపారు. ఆన్లైన్ లక్కీడిప్‌లో బల్క్ బుకింగ్స్, అవకతవకలు జరుగుతున్నాయన్న భక్తుల ఆందోళనలను గుర్తించి, అవసరమైతే ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. భక్తుల సూచనలను బోర్డు దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు టీటీడీలో జీఎస్టీ తగ్గింపును అమలు చేశామని, దీతో భక్తులకు ఆర్థికంగా లాభం కలుగుతోందని తెలిపారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిరంతర ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఫైన్ మైక్రో ప్లానింగ్ చేస్తూ మరింత సౌకర్యాలు కల్పించనున్నామని ఈవో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ , సీఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.30 లక్షల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఖమ్మం కు చెందిన గుర్రం వెంకటేశ్వర్లు టెక్స్ టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ అంకిత్ టీటీడీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని (స్విమ్స్) పథకానికి గురువారం రూ.30 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్ పాల్గొన్నారు.



# ఆధునిక సాంకేతిక శిక్షణకు ముందడుగు

## - తిరుపతి నైలెట్ ప్రారంభోత్సవంలో ఎంపీ గురుమూర్తి

**తిరుపతి ఎద్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నేషనల్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ "నైలెట్" కేంద్రం ప్రారంభమైంది. కేంద్ర ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ వర్చువల్ విధానంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించగా, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ప్రస్తుతం వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తాత్కాలిక భవనంలో ప్రారంభమైన నైలెట్ కేంద్రం ద్వారా యువతకు ఆధునిక ఐటీ టెక్నాలజీతో పాటు ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ కేంద్రం స్థాపన కోసం ఎంపీ నిరంతరం కృషి చేస్తూ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. నైలెట్ ఆవిర్భావం తిరుపతిలో సాంకేతిక శిక్షణకు కొత్త మలుపని ఎంపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. నైలెట్‌లో ఐటీ సంబంధిత శిక్షణతో పాటు వెబ్ డిజైనింగ్, పీసీ హార్డ్‌వేర్ నెట్‌వర్కింగ్, ఆఫీస్ ఆటోమేషన్, అకౌంటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి షార్ట్ టర్మ్ కోర్సులు అందించనున్నారు. అదనంగా, ఎంబీడెడ్ సిస్టమ్ డిజైన్, సైబర్ సెక్యూరిటీ, సైబర్ ఫోరెన్సిక్స్, సెమికండక్టర్ డిజైన్, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లోనూ శిక్షణ లభించనుంది. నైలెట్ కేంద్రం వల్ల తిరుపతి యువతకు దేశవ్యాప్తంగా ఉన్నత స్థాయి ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.




# నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా బావించాలి

## - కమిషనర్ ఎన.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, స్వచ్ఛత హి సేవలో అందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం కార్యాలయం ఆవరణలో పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లను కమిషనర్ ఎన్. మౌర్య, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ, కార్పొరేటర్లు ఎస్. కె. బాబు, దూది కుమారి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రెండు వారాలపాటు నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు, కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం, చెత్త తొలగించని ప్రాంతాలను శుభ్రం చేసి సుందరీకరించడం, నగరంలోని పలు ప్రాంతాల్లో పచ్చదనం పెంచేలా విరివిగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లు ఇవ్వడం, వారు అనారోగ్యం పాలు కాకుండా వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందిచడం జరిగిందని తెలిపార్. క్లీన్ గ్రీన్ ఉత్సవ్ లో భాగంగా సుమారు 14వేల మొక్కలు నాటామని తెలిపారు. నగరంలోని ప్రజలందరూ నగర శుభ్రత మనందరి బాధ్యతగా భావించి స్వచ్ఛత హి సేవ లో పాల్గొని నగర శుభ్రతకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫసర్ గుణశేఖర్, ఏసీపి లు, డి. ఈ. లు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.






# సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

**తవణంపల్లి మేజర్‌న్యూస్:** తవణంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" పై అవగాహన ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ రైతుల కోసం ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక బహుమతిని అందించిందని, వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీని 12% నుండి 5%కి తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యమని తెలిపారు. కొత్త జీఎస్టీ విధానం ద్వారా బిందు సేద్యం సహా పలు పంటలలో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డి బాబు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, జీఎస్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు : బగ్గుమన్న ప్రజా సంఘాలు

- సంఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు ఆరా
- దుండగులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదన్న ఎమ్మెల్యే థామస్
- నిందితులను కఠినంగా శిక్షించాలంటూ మాజీ డిప్యూటీ సీఎం ఆందోళన
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తుతెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. వివరాలు ఇలా చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం బొమ్మేపల్లి పంచాయతీ దేవళంపేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం సుమారు అర్ధరాత్రి సమీపంలో దుండగులు నిప్పంటించారు. సంఘటన శనివారం తెల్లవారుజాము కంతా రాష్ట్రవ్యాప్తంగా ధారావాహికంగా వ్యాపించింది. దీంతో జిల్లాలోని పలు ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు దుండగులను కఠినంగా శిక్షించాలంటూ రోడ్డుపైకి వచ్చారు. విగ్రహాన్ని పరిశీలించి దేవళంపేట కూడలిలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ దూడి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. జరిగిన సంఘటనపై ఆరా తీసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవలంపేటలో జరిగిన దుశ్చర్యను ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ అధికారులను సీఎం ఆదేశించారు.







# మన దేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహిద్దాం... విదేశీ వస్తువులను నిర్మూలిద్దాం

**– కేంద్ర సమాచార ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్ భారత సైన్యం సరిహద్దులను దాటి స్వదేశీ పరిజ్ఞానంతో దేశాన్ని కాపాడటమే కాకుండా మన దేశం శత్రువులను కోలుకోలేని విధంగా దెబ్బతీసిందని కేంద్ర సమాచార ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్ అన్నారు, శుక్రవారం తిరుపతి పట్టణం, త్యాగ రాజ మండపంలో ఏర్పాటు చేసిన "ఖాదీ సంతకు రండి " కార్యక్రమంకు విచ్చేసిన ఆయన పూర్తిగా స్వదేశీయులు తయారుచేసిన వస్తువుల స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం వస్తువులే కాక పక్క రాష్ట్రాల నుంచి కూడా వారు తయారు చేసిన వస్తువులను ఈ మాల్ నందు ఉంచడం చాల ఆనందంగా ఉందన్నాడు, ఇప్పుడు భారత దేశ సరిహద్దుల లోపల మనందరం కలిసి స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థని పటిష్ట పరిచి దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయాలి. ప్రజలు స్వదేశీ వస్తు వినియోగాన్ని ప్రోత్సహించి,"ఓకల్ ఫర్ లోకల్" స్వదేశీ నినాదంతో ముందుకు సాగినట్లయితే మన దేశంలో నూతన పరిశ్రమలను, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించవచ్చు. ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడు మాత్రమే ఏ దేశమైనా అంతర్జాతీయ వేదికలపై తన వాణిని బలంగా వినిపించగలదు. ఒక దేశం ఎంత తక్కువగా ఇతరులపై ఆధారపడితే అది అంత స్వతంత్రంగా వ్యవహరించ గలుగుతుంది. స్వదేశీ నిర్ణయం భారతదేశాన్ని ఒక తయారీ కేంద్రంగా, ఒక బలమైన శక్తిగా నిలబెట్టగలదు. ఇది కేవలం మన దేశ ఉత్పత్తులను ప్రోత్సహించడం మాత్రమే కాదు. మన దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసే ఒక ఆర్థిక, దౌత్యపరమైన ప్రస్థానానికి ప్రారంభం.మన జీవితంలో పండగ ఏదైనా మనం మరిచిపోకూడని పదం స్వదేశీ. వస్త్రాలు, అలంకరణ వస్తువులు, బహుమతులు మన అవసరం ఏదైనా ఈ దేశంలో తయారయ్యే వాటికే ప్రాధాన్యం ఇవ్వాలి స్వదేశీ మన నిత్య జీవన విధానంగా మారాలి. మనందరిదీ ఒకటే మంత్రం ఓకల్ ఫర్ లోకల్. ఒకటే మార్గం ఆత్మనిర్భర్ భారత్. ఒకటే లక్ష్యం వికసితభారత్. ఈ భావనతో మనం గర్వంగా ముందుకు కదలాలి. స్వదేశీ అంటే అంతర్జాతీయ వాణిజ్యాన్ని పూర్తిగా నిలిపివేయడం కాదు. అంతర్జాతీయంగా పోటీ పడగలిగే విధంగా మన దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం దీనికి అనుగుణంగా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ వ్యూహాలను అనుసరిస్తోంది. ప్రభుత్వానికి మనందరం సంపూర్ణంగా మద్దతు తెలియజేద్దాం. "వోకల్ ఫర్ లోకల్" – "స్వదేశీ" విధానంతో వికసిత భారతాన్ని నిర్మిద్దాం అని తెలియజేశారు, ఈ సమావేశం కు విచ్చేసిన వారి దగ్గర స్వదేశీ వస్తువులను వాడుతామని ప్రమాణం చేయించారు , అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల నైపుణ్య అభివృద్ధి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, అశోక్ రాజు పలువురు బిజెపి, టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు ప్రారంభం

**– ఉపాధ్యాయుల వృత్తి ఉత్తమమైనది : డీఈఓ కేవియన్ కుమార్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** డీఎస్సీ 2025లో ఎంపికైన 250 మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు జీవకోనలోని విశ్వం హైస్కూల్లో 8 రోజులు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కేబీఎన్ కుమార్ విచ్చేసి మాట్లాడారు. అన్ని వృత్తిలలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని తెలియజేశారు. ఉపాధ్యాయ పోస్టులో చేరడానికి ముందే ఈ తరహా శిక్షణ ఇవ్వడం ఇదే మొదటిసారి అని తెలిపారు. పాఠశాలలో నూతన వరవడి నూతన పోకడలు సబ్జెక్టుకు సంబంధించిన విషయాలకు నైపుణ్యాలచే శిక్షణ పొందాలని సూచించారు. జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష గౌరీ శంకర్ రావు మాట్లాడుతూ శిక్షణలో మెలకువలను తెలుసుకుని విద్యార్థులను రేపటి భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. పుత్తూరు ఉప విద్యాశఖ అధికారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 8 రోజుల శిక్షణను క్రమశిక్షణతో పూర్తి రెసిడెన్షియల్ మోడ్లో ఉండి అన్ని విషయాలను నేర్చుకోవాలన్నారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివ శంకరయ్య మాట్లాడుతూ 21వ శతాబ్దపు స్కిల్స్, గ్యారంటీ ఎఫ్ఎల్ఎన్ ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అందించాలన్నారు. సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ సారధి మాట్లాడుతూ ఈ సంవత్సరం నూతనంగా అందించిన టీచర్స్ హ్యాండ్ బుక్స్, స్టూడెంట్స్ అసెస్మెంట్ బుక్ లెట్స్, అకాడమిక్ క్యాలెండర్, హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ లపై సంపూర్ణ అవగాహనతో వెళ్లి పాఠశాలలో వీటన్నింటిని ఇబ్బందులు లేకుండా వినియోగించుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వీటిని నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ లు బాలాజీ, జనార్ధన్ రాజు, ప్రేమ మాలిని, విశ్వం విద్యాసంస్థల అధినేత విశ్వనాథ రెడ్డి, విశ్వచందన్, సీఆర్పీలు, ఎంఐఎఫ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



# బంగారు నగలు దొంగలించిన నిందితుల అరెస్ట్

**పలమనేరు మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడీ వారి ఆదేశాల మేరకు, పలమనేరు డీఎస్పీ దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో 2025 వ సంవత్సరం సెప్టెంబర్ నెల 26 వ తేది మధ్యాహ్నం ఫిర్యాది అయిన ఎస్. మోహన కుమారి, వయస్సు: 45 సంవత్సరాలు, వైఫ్ ఆఫ్ లేట్ కే. శేఖర్, డి. నో 32/121/20, గడ్డూరు గ్రామం, పలమనేరు టౌన్ ఆమె ఇంట్లో దొంగతనం చేసిన నిందితులను శుక్రవారం సాయంత్రం స్థానిక గంటావూరు ఫ్లైఓవర్ సమీపంలో ఆంజనేయస్వామి గుడి వద్ద, పలమనేరు



రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, అర్బన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది, సబ్ డివిజన్ క్రైమ్ పార్టీ వారు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 68.690 గ్రాముల బంగారు నగలను, ఒక రోల్డ్ గోల్డ్ నక్లెస్, ఒక జత రోల్డ్ గోల్డ్ కమ్మలు, 90,000 రూపాయల నగదును, ఒక పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. సదరు ముద్దాయిలను కోర్ట్ నందు హాజరుపరచి రిమాండు కు తరలించడం జరుగుతుందన్నారు. పలమనేరు పోలీస్ వారిని, సబ్ డివిజన్ క్రైమ్ పార్టీ వారిని డి.ఎస్.పి దేగల ప్రభాకర్ అభినందించడం జరిగినది. నిందితులు మైనర్ ఒకరు జోనల్, సయ్యద్ జావిద్, జి హరి, ఫైజాన్ అహ్మద్, వినయ్ కుమార్ కాగా సందీప్ పరారీలో ఉన్నాడు. మీరందరిని పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ మురళీమోహన్, సీఐ పరుశురాం, ఎస్సై స్వర్ణ తేజ, ఎస్సై లోకేష్ రెడ్డి, ఐడి పార్టీ శ్రీనివాసులు, అల్లావుద్దీన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ ఆంధ్ర .. స్వచ్ఛ ఆంధ్రాలో
# చీపుర పట్టిన ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే డా క్టర్ నెలవల విజయ శ్రీ గురువారం సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో మున్సి పల్ కమీషనర్ కె 'చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా ఆర్ట్ సి బస్టాండ్ ఎదురుగా ఉన్న గాంది జయంతిని పురస్కరించుకును ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పురపాలక సంఘం పారిశుధ్య మహిళా కార్మికులను ఎమ్మెల్యే విజయ శ్రీ తమ హక్కున చేర్చుకుని శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా ఆమె చీపర కట్ట పట్టి పట్టణ వీధుల్లో తమ పార్టీ నాయకులతో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూళ్లూరుపేట పట్టణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే మన ఇంటితో పాటు బయట కూడా శుభ్రంగా ఉంచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమూరు సుదాకర్ రెడ్డి, వ్యవశాయశాఖ మార్కెట్ చైర్మెన్ ఆకుతోట రమేష్, రైతు సేవా సహకార సంఘం అధ్యక్షులు ఎ.జి కిషోర్, మాధవ నాయుడు, పెరుమాలు, శ్రీనివాసులు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా పోలీసు శాఖ కార్యాలయంలో ఆయుధ పూజ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఏర్ పోలీస్ గ్రౌండ్ లో ఘనంగా ఆయుధ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయుధశాల, ఏఆర్ అడ్మిన్ కార్యాలయం,జిమ్, కామాండ్ కంట్రోల్, పెట్రోల్ బంక్,మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆయుధ పూజ అనేది పోలీసు శాఖలో క్రమశిక్షణ, భద్రత, సామరస్య శాంతి ప్రతీక. ప్రజల రక్షణ కోసం ఆయుధాలను క్రమశిక్షణతో వాడటం పోలీసు బలగం ప్రధాన ధ్యేయం. విజయ దశమి అనేది చెడుపై మంచి విజయం సాధించిన పర్వదినం, అందు వల్ల ఈ పూజ మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది" అని అన్నారు. అలాగే, జిల్లా ప్రజలు దసరా పండుగను శాంతి, సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, పోలీస్ శాఖ తరఫున శాంతి... సామరస్యమే ప్రధాన లక్ష్యం అని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన) రవి మనోహరాచారి (శాంతి భద్రత,) శ్రీనివాసులు (సాయుధ దళం,), డీస్పీలు యస్బి వెంకటనారాయణ, చందు ఎ.ఆర్., ఆర్ఐలు ఆర్ యస్సై లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ దహనం ఘటనపై ఎంపీ గురుమూర్తి ఆగ్రహం

**– జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు**



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అక్టోబర్ 2న గుర్తు తెలియని వ్యక్తులు డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని బహిరంగంగా దహనం చేసిన ఘటనపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తక్షణమే విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ ఎస్సీ కమిషన్ ఫిర్యాదు చేసారు. "ఇది కేవలం విగ్రహ ధ్వంసం మాత్రమే కాదు, దళితుల గౌరవం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులపై నేరుగా దాడి" అని ఎంపీ ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామస్తులు తమ సొంత కృషితో, ఆర్థిక సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దానిని ధ్వంసం చేయడం దళిత సమాజానికి తీవ్ర ఆవేదన కలిగించిందని అన్నారు. ఈ ఘటనకు ముందే కొంతమంది రాజకీయ నాయకులు విగ్రహ స్థలంపై అభ్యంతరాలు వ్యక్తం చేసి, తొలగించాలని హెచ్చరించారని ఆయన ప్రస్తావించారు. ఇలాంటి సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో పదేపదే చోటు చేసుకోవడం ఆందోళనకరమని, డా. అంబేద్కర్ విగ్రహాలపై దాడులు అణగారిన వర్గాల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని ఎంపీ గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనపై ఎస్సీ కమిషన్ సుమోటోగా తీసుకుని, పక్షపాతం లేకుండా సమగ్ర విచారణ జరిపి, నిందితులను శిక్షించడమే కాకుండా ధ్వంసమైన విగ్రహాన్ని తిరిగి నిర్మించాలని ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన దళితుల గౌరవాన్ని అవమానపరచడమే కాక ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన లేఖలో స్పష్టం చేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం దారుణం

**– ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం దేవళంపేట వద్ద బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి దుండగులు నిప్పు పెట్టడం దారుణమని, ఇలాంటి హేమమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం దురుద్దేశపూర్వక చర్యగా అభివర్ణించారు. ఇలాంటి హీనమైన చర్యలను కూటమి ప్రభుత్వం సహించదన్నారు. దుండగులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని.. పోలీసు శాఖ వారు ఇలాంటి సంఘటనలపై నిక్కచ్చిగా వ్యవహరించి దోషులకు కఠిన శిక్షణ పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రత విషయంలో పోలీసులు కఠినంగా ఉండాలన్నారు.

## నగర పాలక కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక సంస్థ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా జరిగింది. గురువారం ఉదయం నగర పాలక కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ.. మహాత్ముడు చూపిన దారిలో అందరూ నడవాలన్నారు. నేటి యువతకు మహాత్మా గాంధీ జీవిత చరిత్ర ఆదర్శ ప్రాయమన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.పి లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఆర్వో ఉమామహేశ్వర రెడ్డి, నగర పాలక అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ మాజీ చైర్మన్ వైఎస్సార్సీపీకి రాజీనామా



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షులు మేరిగల మధుసూదన్ యాదవ్ పార్టీని వీడారు.పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమేరకు వైయస్సార్సీపి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డికి రాజీనామా లేఖను పంపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచి పార్టీ తీరుపై అసంతృప్తితో ఉన్న మధు యాదవ్ వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నారు.తెలుగు దేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను గూడూరులో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.త్వరలో తమ అనుచరులతో తెలుగుదేశంలో చేరేందుకు సిద్ధమవుతున్నారు.మండల కేంద్రంలో వైయస్ఆర్సీపీ శ్రేణులకు అందుబాటులో సేవలందించిన ఆయన తెలుగుదేశంలో చేరడం ప్రస్తుతం చర్చనీయాంసమైంది.

## సంస్కృత వర్సిటీలో ఘనంగా గాంధీ జయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత ఉత్సవ విద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్, కోఆర్డినేటర్ డా. సంతోష్ మాంఝి, యూనిట్-6 అధికారి డా.ఆర్.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విసి ప్రొ.జిఎస్ఆర్ క్రిష్ణమూర్తి, రిజిస్ట్రార్.కె.వెంకట నారాయణ రావు ఆన్లైన్ ద్వారా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అధ్యాపకులచే ప్రతిజ్ఞ చేయించి సత్యం అహింస శాంతి విలువలను ప్రతిజ్ఞకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన ఆదర్శాలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సభ్యులు డా.శివరాం దాయగుడే, డా.రాహుల్ కుమార్ శర్మ, శ్రీఖేమ్రాజ్ మీనా, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని సన్మానించిన ఎంపీపీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం ఎంపీపీ లతాబాలాజీ మరియు మండల నాయకులతో కలిసి రాజంపేట ఎంపీ వైస్సార్సీపీ ఉమ్మడి అనంతపురం, కడప రిజనల్ కోర్డినేటర్ శ్రీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వారి స్వగృహం నందు కలిసి దుస్సాలువాతో సత్కరించారు ఆయనకు అందరం ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు...తదుపరి బాలాజీ అన్న మండల నాయకులను పేరు పేరునా మిథున్ అన్నకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జె ఎస్ ఎస్ కన్వీనర్ పురంధర్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి,సర్పంచ్ ఆకుల మంగమ్మ, లోకానాదం నాయుడు,ఎంపీటీసీ మురగయ్య, ధనరాజ్, కో ఆప్షన్ మెంబెర్ ఢిల్లీ, మండల వైస్ ప్రెసిడెంట్ పట్టాభి రెడ్డి, నాయకులు జేజేలు రెడ్డి, రాజారెడ్డి, మాజీ సర్పంచ్ మురగయ్య, మాస్లామణి, రాజారాం యాదవ్, వెంకటేష్ యాదవ్, రంగయ్య, సుబ్రహ్మణ్యం, మక్కి, వెంకటేష్, శివ, చంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత ఎన్‌సిసి ట్రెక్కింగ్ శిబిరం ముగింపు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎనిమిది రాష్ట్రాలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, అండమాన్, పాండిచ్చేరి, కేరళ, లక్షద్వీప్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాల నుండి ఐదు ఎన్.సి.సి డైరెక్టరేట్ల నుండి 510 ఎన్. సి.సి బాయ్ క్యాడెట్లు, 15 మంది అసోసియేట్ ఎన్ .సి .సి అధికారుల కోసం ఆల్ ఇండియా ఎన్‌సిసి ట్రెక్కింగ్ క్యాంప్ అక్టోబర్ 01, 2025న తిరుపతి (ఏపి)లోని ఎన్‌సిసి నగర్‌లో ఒక గొప్ప సాంస్కృతిక కార్యక్రమం, బరాఖానాతో ముగిసింది. 2025 సెప్టెంబర్ 25న ప్రారంభమైన ఈ శిబిరంలో శేషాచలం బయోస్పియర్ రిజర్వ్, పరిసర ప్రాంతాలు, తిరుమల జూలాజికల్ పార్క్, రీజినల్ సైన్స్ సెంటర్, నాగర్వణం ఎకోలాజికల్ పార్క్ మొదలైన వాటిలో ట్రెక్కింగ్ జరిగింది, ఇది రాష్ట్రం చేపట్టిన శాస్త్రీయ పురోగతిని తెలుసుకోవడంతో పాటు స్థానిక వృక్షజాలం, జంతుజాలాన్ని అర్థం చేసుకోవడంపై దృష్టి సారించింది. క్యాడెట్లు తిరుపతిలో ఉన్న సమయంలో తిరుమల ఆలయాన్ని కూడా సందర్శించి బ్రహ్మోత్సవ ఉత్సవాలను వీక్షించారు. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎన్‌సిసి గ్రూప్ తిరుపతి గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దహియా ఎన్‌సిసి సోదరభావం క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. 8 రోజుల శిబిరంలో పొందిన అనుభవం క్యాడెట్ల భవిష్యత్తుకు అమూల్యమైన పునాదిగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యకలాపాల్లో హృదయపూర్వకంగా పాల్గొనడం ద్వారా క్యాడెట్లు సాహసోపేత స్ఫూర్తిని, ఓర్పును, జట్టు స్ఫూర్తిని, స్థానిక సంస్కృతిపై అవగాహనను పొందారని ఆయన అన్నారు. సాంస్కృతిక కార్యక్రమం ముగింపులో, క్యాడెట్‌లకు క్యాంప్ సర్టిఫికేట్, జ్ఞాపికలను అందజేశారు. క్యాడెట్లు తమ సొంత రాష్ట్రాల నుండి అసాధారణమైన సాంస్కృతిక ప్రదర్శనను ప్రదర్శించారు. శిబిరం ముగింపులో వారి అభిప్రాయాలను సానుకూల స్పందనలతో పంచుకున్నారు. ఎన్ సి సిగ్రూప్ నిర్వహించిన ఏర్పాట్లపై వారు చాలా సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి శిబిరాల్లో భాగం కావాలని కోరుకున్నారు.

## వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడిగా నీలం బాలాజీ



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి రాష్ట్ర కార్య నిర్వాహక మండలి (స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) సభ్యుడిగా తిరుపతికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు నీలం బాలాజీ నియమితులయ్యారు.ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం జాబితా విడుదల చేసింది.ఈ సందర్భంగా నీలం బాలాజీ మాట్లాడుతూ..తనకు ఈ పదవి రావడానికి సహకరించిన వైసిపి పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.తనపై నమ్మకం ఉంచి ఈ గురుతర బాధ్యతను అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## తననాట్యంతో భక్తులను మైమరిపించిన హర్షిత సూర్యకుమార్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బహదూర్ పేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో దసరా మహోత్సవాల్లో సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలలో భాగంగా హర్షిత సూర్యకుమార్ భరత నాట్య కార్యక్రమం జరిగింది. బో..సంబో.. దుర్గా కవిత్వం, శ్రీ చక్ర రాజ సింహాసనేశ్వరి, తీరాద విలయాటు పిళ్లై.... మొదలైన పాటలకు భరతనాట్యం వేసింది. అశేష భక్తులు పాల్గొని భరత నాట్యాన్ని కన్నులారా తిలకించి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ చేతుల మీదుగా బహుమతి అందించారు.

## వైసీపీ నేత ముని కృష్ణారెడ్డికి ఘన సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు ముని కృష్ణారెడ్డి నియామకం ఆయన సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి ఆయనకు దృశ్యాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు పొందిన వారందరు వైయస్సార్ పార్టీని బలోపేతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి మండల ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వెంకటేష్ నాయుడు. నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య. చందు. పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** మన భారత రాజ్యాంగ నిర్మాత ,భ రతమాత ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్ అంబేద్కర్ వెదురు కుప్పం మండలం దేవళంపేట ప్రధాన కూడలి లో ఉన్న విగ్రహానికి నిప్పు పెట్టడం హేయమైన చర్య అని వీఆర్వో అసోసియేషన్ నాయకులు తిరుపతి జిల్లా అధ్యక్షులు గుడాల చెంగల్ రాయలు అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టినవ్యక్తులను అధికారులు వెంటనే అరెస్టు చేయాలి.కఠినంగా శిక్షించాలని ఇలాంటి హేయమైన చర్యలు సమాజానికి మంచిది కాదని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇలాంటి దుశ్చర్యలు మరలా పునరావృతం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలనీ కోరారు.

## ప్రపంచం మెచ్చిన మహనీయుడు గాంధీ : విసి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహాత్మ దేశంతో పాటు ప్రపంచం మెచ్చిన మహనీయుడని ఎస్వియు విసి అప్పారావు కొనియాడారు. మహాత్మా గాంధీ 157వ జయంతి యూనివర్సిటీ అధికారులు ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ గ్రంథాలయం ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఓవియస్ రెడ్డి,ఆచార్య భాస్కర్ రెడ్డి, లైబ్రరీ ఇంచార్జ్ ఆచార్య సురేంద్రబాబు, డీన్లు ఆచార్య బాలాజీ, నరసింహ, ఇంజనీర్ తాండవకృష్ణ, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కొన్ని చెడు నిర్ణయాలతో ఖైదీలుగా జైలుకు వచ్చి జైలు శిక్ష అనుభవించే సమయంలో మీ ఆలోచనలను మార్చుకోని సమాజంలో మంచి పౌరులుగా మారడానికి సంకల్పం తీసుకోవాలని అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి పిలుపునిచ్చారు. సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో గాంధీ 156వ జయంతి, ఖైదీల దినోత్సవం తిరుపతి సబ్ జైలులో శుక్రవారం 1228వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, ఏపీ గోల్డ్, సిల్వర్ మర్చంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కేవీ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షుడు అయూన్ ఖాన్, వ్యవస్థాపక కార్యదర్శి వై.ఎస్.షణ్ముగం యాదవ్‌తో కలసి గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ భవిష్యత్తులో నేరాలకు దూరంగా ఉంటూ, మీ కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడుతూ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. జైలు సూపరింటెండెంట్ రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూఖైదీలు సమాజంలో భాగమేనని, వారిలో పరివర్తన తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అనంతరం సబ్ జైల్లోని ఖైదీలకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే షణ్ముగం యాదవ్ మానవ హక్కుల పై రచించిన ఎకోస్ ఆఫ్ జస్టిస్ పుస్తకాలను అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, ఖాజా పాల్గొన్నారు.

## గాంధీ సిద్ధాంతాలు మార్గదర్శకం కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్వాతంత్రోద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర కీలకమని, ఆయన సిద్ధాంతాలను మార్గదర్శకంగా తీసుకుని అనుసరిస్తూ తమ వంతుగా సమాజ సేవకు పాటుపడాలని కస్తూర్బా గాంధీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ పిసి రాయులు పిలుపునిచ్చారు. గాంధీరోడ్ లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు కార్యాలయం వద్ద డాక్టర్ పిసి రాయులు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, బిజెపి నాయకులు అజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. తర్వాత వెయ్యి మంది పేద ప్రజలకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. అంతకుముందు గాంధీభవన్లో పార్థసారథి ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డాక్టర్ పిసి రాయలు హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను కొనియడారు. తర్వాత ఏర్పాటుచేసిన అన్నదాని కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వరప్రసాద్, శ్రీదేవి, బండి మధుసూదన్ రెడ్డి, కృష్ణమూర్తి, శివన్న, షాబుద్దీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కుప్పం డివిజన్‌లో 30 పోలీస్ యాక్ట్ అమలు : డీఎస్పీ పార్థసారథి



**కుప్పం, మేజర్‌న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కుప్పం డివిజన్ పరిధిలో అక్టోబర్ 31 వరకు 30 పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తు నట్లు డీఎస్పీ పార్థసారథి తెలిపారు. నియోజకవర్గంలోని 4 పోలీస్ స్టేషన్ల పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు. ఏవైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు, రాజకీయ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే పోలీసుల అనుమతి తప్పనిసరని తీసుకోవాలన్నారు.

## కుప్పం మున్సిపాలిటీకి స్వచ్ఛ ఆంధ్ర-2025 అవార్డు

**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర–2025 అవార్డుకు కుప్పం మున్సిపాలిటీ ఎంపికైంది. మొత్తం 21 క్యాటగిరీలో జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది. రాష్ట్రస్థాయిలో 69 జిల్లా స్థాయిలో 1257 అవార్డులు ఇవ్వనుంది. ఇందులో కుప్పం మున్సిపాలిటీ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ నెల 6న విజయవాడలో కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అవార్డు అందుకోనున్నారు.



## బివి రాఘవులును సత్కరించిన కె.వి చౌదరి



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి.రాఘవులును ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి సత్కరించారు తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన బివి. రాఘవులును ఓ ప్రైవేట్ హోటల్లో కె.వి చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కె.వి చౌదరిని రాఘవులు అభినందించారు. వ్యాపారుల సమస్యలు పరిష్కరించడంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు పాల్గొన్నారు.

## ముగిసిన డిగ్రీ రెండవ విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, టీటీడీ డిగ్రీ కళాశాలల్లో రెండవ విడత డిగ్రీ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి ఓఏఎమ్ఎసీ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పక్రియకు శుక్రవారంతో ముగిసనట్లు తెలిపింది. విద్యార్థుల ధరఖాస్తులను పరిశీలించి సాధించిన మార్కుల ఆధారంగా రిజర్వేషన్ల ప్రాతిపదికన ఈనెల 6వ తేదీన సీట్ల కేటాయింపు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సీట్లు సాధించిన విద్యార్థులు ఈ నెల 7, 8వ తేదీలలో ఆయా కళాశాలల్లో ఒరిజినల్ ధృవ పత్రాలను సమర్పించి అడ్మిషన్లు పొందాలని సూచించారు. రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తైన తర్వాత మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు.

## పలువురు బీజేపీలో చేరిక

**– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత , నాయకులు బీజేపీలో చేరుతున్నారనిబిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. ఓజిలి మండలంలో సుమారు 10మందికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి సమక్షంలో బిజెపి మండల అధ్యక్షులు పవన్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులతో కలిసి ప్రధాని మోడీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై శుక్రవారం బీజేపీలో చేరారు. వారికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు పవన్ కుమార్ బిజెపి నాయకులతో కలిసి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓజిలి బిజెపి మాజీ మండల అధ్యక్షులు వరప్రసాద్,కురుగొండ సొసైటీ డైరెక్టర్ రవీంద్ర రాజు,గుంటూమడుగు వెంకటేశ్వర్లు రాజు, మైలవరపు ఫణి, రాపూరు వెంకటేశ్వర్లు, మురళి కృష్ణ,శివ వర్ధన్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వదేశీ వస్తువులనే వినియోగిద్దాం : జిల్లా బిజెపి నాయకులు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వదేశీ వస్తువులను వినియోగించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ సునీత్ కుమార్ తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సేవా పక్షోత్సవాలలో భాగంగా గురువారం నగరంలోని స్థానిక పిసి ఆర్ కళాశాల సమీపంలో చేనేత వస్త్ర సంత ను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ కన్వీనర్ బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా స్వాగతం పలకగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్, నగర మేయర్ అముద, చుడా చైర్మన్ కటారి హేమలత, నగర కమిషనర్ నరసింహ ప్రసాద్ ముఖ్య అతిథులుగా వచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగాలని ప్రజలు స్వయంకృషితో తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయడమే మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి లకు నిజమైన నివాళి అని తెలిపారు. తదనంతరం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ మన దేశం స్వావలంబన చెందుతుందని, ప్రతి పౌరుడు ఈ సిద్ధాంతాన్ని అమలు పరచాలని, స్వదేశీ మంత్రాన్ని అనుసరించాలని, ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక అభివృద్ధిలో భాగస్వామి అవుతుందని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు మాట్లాడుతూ ప్రధాని పిలుపుమేరకు స్వదేశీ వస్తువులనే వినియోగించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అట్లూరు శ్రీనివాస్, బిజెపి నాయకులు వెంకటేశ్వర చౌదరి, దుర్గా రామకృష్ణ, బ్రహ్మానంద రెడ్డి, రామభద్ర, మోహన్ నాయుడు, షంషేర్, ఉదయ్, రెడ్డిమస్తాన్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం హేయ మైన చర్య-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవళంపేటలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటనహేయ మైనచర్య ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ అభివర్ణించారు. దేవళంపేట జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల ఆరాధ్య దైవం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటన తనను తీవ్రంగా కలచి వేసింది అన్నారు. అంబేద్కర్ రూపు దిద్దిన రాజ్యాంగం పట్ల మాలాంటి దళితులు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా కొనసాగుతున్నామన్నారు. అలాంటి మహనీయుని విగ్రహానికి నిప్పు పెట్టడం దళితుల గుండెల్లో కత్తిని దింపినట్లు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైఎస్ఆర్సిపి నాయకులు చేసిన నీచ మైన చర్యగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. తమస్వంత ఖర్చులు తీర్చుకోవడానికి ఒక మహిళ నడు పుతున్న కీతుల దుకాణాన్ని తగులబెడుతూ, పక్కనే ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారన్నారు. అయితే అదే సమయంలో పక్కనే ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా నికి ఏమాత్రం హాని జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం పట్ల దీని వెనుక ఎవరు ఉన్నారన్న విషయం స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఘటనలో పాల్గొన్న ఎంతటి వారైనా కఠినంగా శిక్షించబడాలని జిల్లా కలె క్టర్, జిల్లా ఎస్పీలను ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, కలెక్టర్, ఎస్పీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## శ్రీవారి భక్తులకు అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ సంయుక్త కార్యా చరణ సమితి ఆధ్వర్యంలో గురువారం అలిపిరి గరుడ సర్కిల్ వద్ద శ్రీవారి భక్తులకు అన్నదానం చేశారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు సుమారు మూడు వేల మందికిపైగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఏసీ అధ్యక్షుడు కే.అంజనేయులు, గౌరవాధ్యక్షుడు డాక్టర్ భరత్, గౌరవ సలహాదారుడు మోహన్రాజ్, వివిధ టీటీడీ ఉద్యోగ సంఘ నేతలు వెంకటరత్నం, ప్రసాద్, మల్లం విజయ్కుమార్రెడ్డి, శివకుఆర్, వెంకటేశ్వర్లు, అశోక్, గజేంద్ర, సురేష్, క్రాంతి పాల్గొన్నారు.



## శిరసనంబేడులో టీడీపీ కార్యాలయం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న శిరసనంబేడు గ్రామంలో టిడిపి కార్యాలయం ఏర్పాటు చేయాలన్న పార్టీ నాయకుల కార్యకర్తల ఆకాంక్ష నెరవేరిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య అన్నారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని పార్టీ మండల నేతలు కార్యకర్తలతో కలసి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, సూళ్లురుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆకాంక్షలకు తగ్గట్టుగా పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి నది ఆనకట్ట ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నాయుడుపేట ఏ.ఎం. సి వైస్ చైర్మన్ కిలారి గోపి,నాయకులు వేలూరు రమేష్ రెడ్డి, మల్లు ప్రసాద్,సుందర్ రామి రెడ్డి,మదన్మోహన్ నాయుడు, నేలవల్లి సిద్దుల నాయుడు, శాఖమూరి కృష్ణమ నాయుడు,గంగాబత్తిన శ్రీనివాసులు, వేణురెడ్డి తదితరులు ఉన్నారు.

## నేటితో ముగియనున్న పీజీ ఫైనల్ ఫేజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ పరిధిలో పీజీసెట్–2025 రెండవ విడత (ఫైనల్ ఫేజ్) అడ్మిషన్ల ప్రక్రియ శనివారంతో ముగియనుంది. ఈ మేరకు ఇప్పటికే ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. రెండవ, చివరి వడత అడ్మిషన్లకోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు ఆయా కోర్సులకు సంబంధించి ఈనెల 6వ తేదీన వెన్ఆప్షన్ల మార్పుకు అవకాశం కల్పించారు. అనంతరం పీజీ సెట్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రిజర్వేషన్లు, సాధించిన మార్కుల ఆధారంగా 8వ తేదీన సీట్లను కేటాయించనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలల్లో ఈనెల 11వ తేదీలోపు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. మిగిలిన సీట్లకు త్వరలో స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నారు.

## దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులుకు జన్మదినం శుభాకాంక్షలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం అంజూరు శ్రీనివాసులకు జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కాళీ కాలభైరవ కళ్యాణం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** దసరా మహొత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం సురావారిపల్లి సమీపంలోని సురభి గోసంరక్షణశాలలో ఖాళీ కాలి బైరవ కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణోత్సవం ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామి ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది లీలా కృష్ణ దంపతులు తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి దంపతులు ఉబయదారులుగా వ్యవహరించారు అమ్మవార్లను పలు రకాలు పుష్పాలు నూతన వస్త్రాలు విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు పూజారి వెళతాళాలు మంగళ వాయిద్యాలువేద అంత్రోచ్చారణల నడుమ కళ్యాణ తంతును ముగించారు కళ్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు అందరికీ అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అమలు జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు శుక్రవారం విరాళం అందజేశారు. హైదరాబాదుకు చెందిన రెబ్బ సునీల్ కుమార్ రూ. 50 వేలు రూపాయిలు విరాళాన్ని కార్యనిర్వహణ అధికారి బాపిరెడ్డికి అందజేశారు. ఆలయ అధికారులు ఆయనకు స్వామి అమ్మ వాళ్ళ దర్శన ఏర్పాట్లు చేశారు.



# శాస్త్రోక్తంగా తిరుమలేశుని శ్రీచక్ర తిరుమంజనం

(మొదటిపేజీ తరువాయి)

మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.

**చక్రస్నానం - లోకం క్షేమం...** తొమ్మిదిరోజుల ఉత్సవాలలో జరిగిన అన్ని సేవలూ సఫలమై లోకం క్షేమంగా ఉండడానికీ, భక్తులు సుఖశాంతుల్తో ఉండడానికీ చక్రస్నానం నిర్వహించారు. ఉత్సవాలు ఒక యజ్ఞమే కనుక యజ్ఞాంతంలో అవభృథస్నానం' చేస్తారు. యజ్ఞనిర్వహణంలో జరిగిన చిన్నచిన్న లోపాలవల్ల ఏర్పడే దుష్పరిణామాలు తొలగి, సంపూర్ణ ఫలాలు చేకూరడంకోసం చేసే దీక్షాంత స్నానం అవభృథం. ఈ ఉత్సవాలు చేసినవారికి, చేయించినవారికి, ఇందుకు సహకరించినవారికీ, దర్శించిన వారికీ అందరికీ ఈ ఉత్సవయజ్ఞఫలం లభిస్తుంది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్, చిన్న జీయర్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళికృష్ణ, ఇతర అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# దసరా బొమ్మల కొలువు

**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీరాముల వారి గుడి ఉత్తరమాడివీధిలో కొచ్చి శేషగిరి సతీమణి వైష్ణవి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం వారి కుటుంబ సభ్యులు గత 20 సంవత్సరాలుగా భాగవతంలోని ఘట్టాలు తెలియపరుస్తూ బొమ్మల కొలువు స్థానిక ఉత్తరమాడివీధి వారి నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు కళాకారులు అమ్మవారి పారాయణం మహా విష్ణు శ్లోకాలు ప్రతిరోజు పట్టిస్తారు దసరా సంబరాలులలో ముఖ్యంగా ఏర్పాటు చేసే బొమ్మల కొలువు.. అనేది ఒక సమాచార దృశ్య వేదిక. ఇది గతంలో అంటే. నాటికలు, సినిమాలకు పూర్వం ఇదే ప్రముఖ పాత్ర పోషించినది. రకరకాల అంశంలపై... వివిధ బొమ్మలతో రూపక ఘట్టం లను చూపించే ఆలోచింప జేసే ప్రక్రియే..బొమ్మలకొలువు ముఖ్య ఉద్దేశం. ఇది ఒక దృశ్య బొమ్మల ప్రదర్శన.. ఇలాంటివి నేడు కనుమరుగనవి సెల్ ఫోన్ మోజులో వంశకులు. ఇంకా 20 సంవత్సరాల నుండి కొనసాగించున్నారు. ఇది ఆదర్శం.. అభినందనీయం. బొమ్మల కొలువును వీక్షించి ప్రతి ఒక్కరూ ఈ బొమ్మల కొలువును చిన్న పెద్ద అందరూ వచ్చి ఈ బొమ్మల కొలువును వీక్షించాలన్నారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవాలు సమాప్తిగా విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం చైర్మన్ బీఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌తో కలిసి మీడియా



సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ,శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేసిన టీటీడీ అర్చక స్వాములకు, అధికారులు, ఉద్యోగులు, జిల్లా, పోలీసు యంత్రాంగం, శ్రీవారి సేవకులు, మీడియా, భక్తులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీవారి భక్తులకు, టీటీడీ సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు శ్రీవారి బ్రహ్మోత్సవాలలో మొదటి రోజైన సెప్టెంబర్ 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. 2026వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రివర్యులు శుభాశీస్సులు అందజేశారు. ప్రపంచం నలుమూలల నుండి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన లక్షలాది మంది భక్తులకు 16 శ్రీవారి వాహన సేవలతో పాటు మూలమూర్తి దర్శనం కల్పించాం.శ్రీవారి భక్తుల సౌకర్యార్థం రూ.102 కోట్లతో నూతనంగా నిర్మించిన పీఏసీ-5 భవనంను, భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధా కృష్ణన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో క్యూలైన్ల నిర్వహణ కోసం నూతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించే పరికరాలను ప్రారంభించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో అతి ముఖ్యమైన గరుడసేవ రోజున భక్తలందరికీ దర్శనం కల్పించాం.గరుడ సేవ రోజున బ్రహ్మోత్స వాలకు వచ్చిన భక్తులతో గ్యాలరీలలోను, క్యూలైన్లలోను నేను, పాలక మండలి సభ్యులు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి. మురలీకృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి ఉన్నతాధికారులు అందరం మాట్లాడాం, టిటిడి కల్పించిన ఏర్పాట్లపై భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. భక్తులకు టిటిడి కల్పించిన ఏర్పాట్లపై గౌరవ ముఖ్యమంత్రి ట్వీట్ ద్వారా హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి పాలక మండలి తరుపున అభినందనలు తెలుపుతున్నా.గరుడసేవ రోజున హోల్డింగ్ పాయింట్ల ద్వారా ఈసారి అదనంగా 30వేలు, రీఫిల్లింగ్ ద్వారా 15వేల మందికి దర్శనం. బ్రహ్మోత్సవాలకు ఈ 8 రోజుల్లో 5.80 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, రూ.25.12 కోట్లు హుండీ ఆదాయం వచ్చింది. 26 లక్షల మంది భక్తులకు పైగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశాం. 2.42 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. 28 లక్షలకు పైగా లడ్డూలను భక్తుల విక్రయించడం జరిగింది. ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా తిరుపతి నుండి తిరుమలకు 14,459 ట్రిప్పుల ద్వారా 4.40లక్షల మంది, తిరుమల నుండి తిరుపతికి 14,765 ట్రిప్పుల ద్వారా 5.22 లక్షల మంది భక్తులను చేరవేశాం.

**సాంస్కృతిక కార్యక్రమలు...** వాహనసేవల ముందు మునుపెన్నడూ లేనివిధంగా 28 రాష్ట్రాల నుండి 298 కళా బృందాలలో, దాదాపు 6,976 మంది కళాకారులు, అదే విధంగా గరుడసేవ రోజు 20 రాష్ట్రాల నుండి 37 కళా బృందాలతో 780 కళాకారులతో ప్రదర్శన.

**పుష్పాలంకరణ....** బ్రహ్మోత్సవాలలో 60 టన్నులు పుష్పాలు, 4 లక్షల కట్ ఫ్లవర్స్, 90 వేల సీజనల్ ఫ్లవర్స్ వినియోగం.

**విద్యుత్ అలంకరణలు....** తిరుమలలో విద్యుత్, పుష్పాలంకరణలు చాలా బాగున్నాయని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. వాహన సేవలను భక్తులు వీక్షించేలా 36 పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు.

**ఎస్వీబీసీ...** ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు శ్రీవారి బ్రహ్మోత్సవాలను తిలకించేలా క్వాలిటీలో ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం. ప్రముఖ పండితులచే వ్యాఖ్యానం.

**శ్రీవారి సేవకులు...** బ్రహ్మోత్సవాల్లో లక్షలాది మంది భక్తులకు 3500 మంది శ్రీవారి సేవకులు విశేష సేవలు.

**వైద్యం...** 50 మంది డాక్టర్లు, 60 మంది పారామెడికల్ సిబ్బందిని, 14 అంబులెన్సులు వినియోగించి భక్తులకు మెరుగైన వైద్య సేవలు.

**భద్రత...** బ్రహ్మోత్సవాలకు 4వేల మంది పోలీసులు, 1800 మంది విజిలెన్స్ సిబ్బందితో భద్రత. గరుడ సేవ రోజున అదనంగా 1000 మంది పోలీసులు విధులు. తిరుమల, తిరుపతిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా పార్కింగ్ ఏర్పాట్లు

**ఆరోగ్యశాఖ....** గరుడసేవ రోజు పారిశుద్ధ్య కార్మికులు విశేష సేవలు. 2800 మంది సిబ్బందితో తిరుమలలో మెరుగైన పారిశుద్ధ్యం. గరుడ సేవ రోజు అదనంగా 650 మంది సిబ్బందితో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సమావేశంలో టీటీడీ సివిఎస్ఓ కే.వి. మురలీకృష్ణ, ఎస్పీ సుబ్బరాయుడు, బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, సదాశివ రావు, జానకి దేవి, భానుప్రకాష్ రెడ్డి, శాంతా రామ్, నరేష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.


జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.తడ

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |




## అన్ని మతాలను గౌరవిస్తాం.. అన్ని వర్గాలను ప్రోత్సహిస్తాం

**కుప్పం, మేజర్‌న్యూస్:** అన్ని మతాలను గౌరవిస్తాం!అన్ని వర్గాలను ప్రోత్సహిస్తాం!! అని ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు.కుప్పం మండల పరిధిలోని పొన్నాంగూరు గ్రామంలో... "షర్మిల రెహ్మాన్" గోకులం షెడ్ ను స్థానిక నాయకులతో పాటు కలిసి ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కడా మెంబర్ రామచంద్ర,స్థానిక పంచాయతీ పార్టీ అధ్యక్షులు రమేష్, పి.ఎన్ చంద్ర, కో- క్లస్టర్ విభూషణ్, యూనిట్ ఇన్చార్జి దామోదర్, బూత్ ఇన్చార్జి లు నాగార్జున, వెంకటేష్, సుభాష్, జయప్రకాష్, సింగిల్ విండో డైరెక్టర్ అన్నాదొరై, సీనియర్ నాయకులు వెంకటాచలపతి,.కదిరివేల్, రాజ్ కుమార్,హరి, శాంతమూర్తి, కుట్ట, పంచాయతీ కార్యదర్శి రమ్యలత, బాలక్రిష్ణ,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## ఓం శక్తి ఆలయంలో వైభవంగా ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ నగరి పట్టణంలో వెలసి ఉన్న ఓం శక్తి ఆలయం నందు వైభముగా నవరాత్రి ఉత్సవాల ప్రారంభమైనవి. అందులో భాగంగా అమ్మవారి విశేషా పుష్ప అలం కరణ1008 కుంకుమార్చన అతి వైభ వంగా జరిగాయి. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం 550 మంది భక్తులకు అన్నదాన వితరణ చేయబడింది. విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు కుంకుమ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమం దాతలు ఎల్ కె ఆర్ గోల్డ్ ప్యాలెస్ అధినేత ఎల్.కోదండరామన్, కె ప్రియ దర్శిని , డాక్టర్ కె. నిహారిక, కె హర్షవర్ధిని, ఏనుగుల మునిరత్నం నాయుడు శారద వెంకటేశం, మునెమ్మ దేవరాజు కళ్యాణి కన్నయ్య, గాయత్రి శిల్పా, హరి ప్రసాద్, ప్రకాష్ బాబు, సంజీవి వారు పాల్గొన్నారు. ఆలయం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం పూజలు తో పాటు మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నవరాత్రి ఉత్సవాలు పూర్తి అయ్యేంతవరకు దాతల సహకారంతో జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో సాంస్కృత కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో గాంధీ జయంతిని కలశాల ఛైర్మన్ డాక్టర్ బి సి నాగరాజ్ గొప్పగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.జాతిపిత మహాత్మాగాంధీ ప్రబోధించిన సత్యం, శాంతి, అహింసా మార్గాన్ని అనుసరించి మంచి సమాజాన్ని నిర్మించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్లు జె.మాధవన్, ఎం. గంగాధరన్, పిఆర్ ఒ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులను శిక్షించాలి: జై భీమ్ సేన

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవళం పేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలంటూ జై భీమ్ సేన రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు దీక్షలు చేపట్టారు. శుక్రవారం సంఘటనా స్థలాన్ని చేరుకుని దీక్షలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జై భీమ్ సేన రాష్ట్ర వ్యవస్థాపకులు పవర్ పి రామచంద్రన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద స్థాయి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివి భారత రాజ్యాంగం ద్వారా ఎమ్మెల్యేగా నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా కొనసాగారన్నారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రి ఉన్న కాలంలో దళితులపై దాడులు, విగ్రహాలపై దాడులు జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు జరుగుతున్నాయని, ఇలాగే కొనసాగితే దళితులు తిరగబడతారని ఆయన హెచ్చరించారు. బిజెపిని అదుపు చేయకపోతే పరిస్థితులు దారుణంగా మారే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జై భీమ్ సేన రాష్ట్ర నాయకులు సుధాకర్, కె ఎస్ రఘు, పాల్ పాలని, ప్రకాష్, జాషువా, మునుస్వామి, బాబు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



## గ్రామసభలే గ్రామ అభివృద్ధికి తొలిమెట్టు : కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య



**ఓజిలి ,మేజర్ న్యూస్:** గ్రామసభలే గ్రామ అభివృద్ధికి తొలిమెట్టు అని దేశాభివృద్ధిలో గ్రామాల అభివృద్ధి కీలకమని, ప్రజా భాగస్వామ్యంతో పల్లెల్లో మరింత అభివృద్ధి సాధ్యమని కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు.ప్రస్తుతం గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ సభలు నిర్వహించి గ్రామంలో అవసరమైన పనులు గుర్తించాలని సూచించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, పంచాయతీల్లో అభివృద్ధికి గ్రామ సభలు కీలకమని అన్నారు. శుక్రవారం ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో పంచాయతీ అభివృద్ధిపై జరిగిన గ్రామసభ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల అభి వృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి టీడీపీ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు గ్రామసభల్లోనే తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన ఆలోచన, అభిప్రాయాలను గ్రామసభలో వ్యక్తం చేయడం ద్వారా పారదర్శక నిర్ణయాలు వెలువడతాయని తెలిపారు. గ్రామస్థుల అవసరాలు, సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలు, ఇవన్నీ గ్రామసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటేనే అసలైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రజలంతా సమగ్రంగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామసభను కేవలం ఒక అధికారిక కార్యక్రమంగా కాకుండా ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబించే వేదికగా చూడాలని ఆయన సూచించారు. అలాగే, గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు గ్రామ ప్రజలు తమ సమస్యలకు పరిష్కారాలు పొందగలరని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరి హాజరు, ప్రతి ఒక్కరి సూచన గ్రామ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఎంతో విలువైనది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం జేఏసీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వెదురుకుప్ప మండలం దేవళం పేట నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం తగలబెట్టడం చాలా బాధాకరం, విగ్రహం తగలబెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుమిత్ర, రమణ ,తోట శ్రీనివాస్, అంజి, బాలు, రామలింగప్ప కరెంటు రమణ, శంకరప్ప, కుమార్, రేణు, గోపాల్, చౌడేపల్లి బ్యాంకు రెడ్డన్న ,తూరుపాలెం రాజా, దేవానందం, బీసీ నాయకుడు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యానికి నాంది విద్యార్థులకు సెలవుల్లో వృత్తివిద్యపై ఇంటర్న్ షిప్




**చిట్టమూరు మేజర్‌న్యూస్:** వృత్తి విద్యలో విద్యార్థుల నైపుణ్యానికి ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఒకేషనల్ ఆటోమోటివ్ ట్రైనర్ వంశీ పేర్కొన్నారు. శుక్రవారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఒకేషనల్ కోర్సు నందు పది,ఇంటర్ చదువుతున్న బాల బాలికలకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈ ఏడాది ఇంటర్న్ షిప్ అమలు చేశామన్నారు. చిట్టమూరు మండలం మెట్టు పుచ్చలపల్లి పరంధామిరెడ్డి ఉన్నత పాఠశాల,ప్లస్ లో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులకు దసరా సెలవుల్లో వృత్తివిద్యానైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చారు.దసరా సెలవుల్లో ఆటోమోటివ్ వృత్తి విద్యపై ఇంటర్న్‌షిప్ ట్రైనింగ్ పది రోజులు పాటు కేటాయించిన సంస్థలు, ప్రదేశాల్లో విజయవంతంగా శిక్షణ పూర్తి చేశారన్నారు.భవిష్యత్ తరాల రోబోటిక్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ఎలక్ట్రిక్ వాహనాలు ఆధారంగా వేగంగా మారుతున్న ఆటోమోటివ్ రంగం సాంప్రదాయ ఇంజనీరింగ్ నుండి స్మార్ట్ టెక్నాలజీ,ఆటోమేషన్,ఈ- మొబిలిటీ వైపుదూసుకుపోతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భవిష్యత్ నైపుణ్యాలను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో సర్వశిక్ష అభియాన్ వృత్తి విద్యకు ప్రాధాన్యత కల్పించిందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగిన ఈ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో కోటలోని శ్రీ సాయిబాబా ఆటోమొబైల్స్, కొత్తగుంటలోని హీరో షోరూం మరియు జనతా గ్యారేజ్ లలో 10వ తరగతి నుండి 30 మంది, ఇంటర్మీడియట్ నుండి 10 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపిన ట్రైనర్ వంశీ ఆటోమోటివ్ రంగం ఎంత వేగంగా మారుతోందో,రేపటి రోజుల్లో రోబోటిక్స్ ఆధారిత వర్క్‌షాప్‌లు,ఆటోనమస్ వాహనాలు,స్మార్ట్ గ్యారేజీలు ఎలా వస్తాయో విద్యార్థులు అర్థం చేసుకున్నారన్నారు.ఈ అనుభవం వారిలో భవిష్యత్ పట్ల నమ్మకాన్ని నింపిందని కూడా చెప్పారు.ఇది కేవలం సెలవుల ట్రైనింగ్ కాదు,భవిష్యత్తు కోసం వేసుకున్న బలమైన పునాదిగా గుర్తు చేసుకున్న విద్యార్థులు ఇంటర్న్ షిప్ కు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సాయిబాబా ఆటోమొబైల్స్ డైరెక్టర్ చెంచు రత్నం,కొత్తగుంట హీరో షోరూం మేనేజర్ నరసింహ రావు, జనతా గ్యారేజ్ యజమాని పల్లం వెంకటేశ్వర్లులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రసన్న వెంకటేశ్వర స్వామి సేవలో ప్రముఖులు

### - రాష్ట్ర హస్తకళల చైర్మన్, శ్రీ కాళహస్తి దేవస్థానం చైర్మన్ ప్రత్యేక పూజలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** విజయదశమి పర్వదినం సందర్భంగా గురువారం చిట్టమూరు మండలం అద్దెపూడిలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. జనసేన సీనియర్ నాయకులు,తిరుపతిలోని బోత్ హాస్పిటల్ అధినేత,రాష్ట్ర హస్తకళల ఛైర్మన్ పసుపులేటి హరి ప్రసాద్,జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్,వాకాడు ఏఎంసి డైరెక్టర్ బసవనూరు భాస్కర్ లతోపాటు పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.స్థానిక పెద్దలు,ఉపాధ్యాయులు,ఆలయ ధర్మకర్త గంధం అంకారావు పిలుపుమేరకు పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.దేవాలయాభివృద్ధికి మరిన్ని సహాయ, సహకారాలు అందించనున్నట్లు పలువురు తెలిపారు.




## నేడు జరిగే ఆటో డ్రైవర్లు ర్యాలీ జయప్రదం చేయండి

**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కూటమి కుటుంబ సభ్యులు 4 వతేది శనివారం ఆటో డ్రైవర్లు ఉదయం 9 గంటలకు ఊరందూరు నుండి శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ జరుగుతుంది అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లుకు సేవలో ఆటో డ్రైవర్లకు 15000 వేలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ర్యాలీలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కూటమి రాష్ట్ర, పార్లమెంట్, పట్టణ, మండల, వార్డు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు. 4 వతేదీ శనివారం ఉదయం 9 గంటలకు ఊరందూరు నుండి ర్యాలీ జరుగుతుంది అని తెలిపారు.

## పురవీధుల్లో ఊరేగిన నైనేరమ్మ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం డిఎం పురం పంచాయతీపాత దేరా కండ్రిగ గ్రామం సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ నై నేరమ్మ దేవస్థానం నందు విజయదశమి సందర్భంగా అమ్మవారు రాజా రాజేశ్వరి అవతారంలో వేద పండితులు మంత్రోచ్ఛారణమా అంగరంగ వైభవంగా ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని అన్నా మార్కొండయ ఏఎస్ఐశాంతి దంపతులు ఆముదాల మురళి సుగుణ దంపతులు మరియు బొబ్బిలి రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు వస్త్రాలు పసుపు కుంకుమలు సమర్పించారు అనంతరం పోలీస్ బృందం వారిచే అమ్మవారికి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ఏ లోకేష్ బాలకృష్ణ సాయి కృష్ణ గోవిందరాజులు ఆలయ ధర్మకర్త ఆనందుడు కార్యనిర్వాహకులు ప్రకాష్ కె భాస్కర్ వాసు వెంకటేష్ గ్రామ పెద్దలు బ్రహ్మ రెడ్డి సుబ్రహ్మణ్యం మోహన్ రెడ్డి గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి నిప్పి పెట్టిన దుండగులను శిక్షించాలి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** వెదురు కుప్పం అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని శుక్రవారం ఉదయం వెదురుకుప్పం మండలం బొమ్మయపల్లి పంచాయతీ... దేవళంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి గుర్తుతెలియని దుండుగులు నిప్పంటించారు.. వారు ఎంతటి వారైనా వారి వెనుకున్న వ్యక్తులను వారిని అందరిని అరెస్టు చేసి పోలీసులు నిజాలు నిగ్గు తేల్చాలని... గల్లీలో అవమానించబడే అంబేద్కర్ విగ్రహాలు. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ గొప్ప వైన విద్య యూనివర్సిటీలలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆరాధిస్తున్నారని.. ఇది ఒక అంబేద్కర్ గొప్పతనమని బడుగు బలహీన మైనారిటీ వర్గానికి చెందిన ఆరాధ దేవుడు మన అంబేద్కర్ గారు, చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం అంబేద్కర్ గారి నేల ఇటువంటి నేలపై అంబేద్కర్ గారి విగ్రహానికి నిప్పు పెట్టడమా మీరు ఎంతటి వారైనా కఠినంగా శిక్షింపబడాలని మన ప్రభుత్వ వారిని కోరుకుంటున్నాను. దళిత నాయకులు తెలుగుదేశం పార్టీ అభిమానులు కోరారు.



## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయన వద్ద దామోదరం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు జన్మదినం వేడుకలు









**- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు, మేధావులు, అభిమానులు, ప్రముఖులు ఘన సన్మానం**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా నివాసం వద్ద మిత్రులు, వైయస్సార్ పార్టీ పార్టీ నాయకులు, యూనియన్ సంఘాలు నాయకులు అంజూరు తారక శ్రీనివాసులుని కలిసి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి స్వామి అమ్మ వాళ్ళ తీర్థ ప్రసాదం అందజేశారు. అంజూరు తారక శ్రీనివాసులు నివాసం వద్ద ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, టైలర్స్ అసోసియేషన్, బలిజ సంఘం నాయకులు ఆధ్వర్యంలో భారీ జన్మదినం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వైయస్సార్ విగ్రహం వద్ద వైయస్సార్సీపి యూత్ సురా సురేష్, ఉత్తరాది శరవణ కుమార్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అనంతరం కేక్ కట్ చేసి జన్మదినం, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు, ఉన్నాం నిర్మల,డాక్టర్ యశ్వంత్ రెడ్డి,కోవి చంద్రయ్య నాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి ,కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, చంద్ర రాజు, పగడాల రాజు, కంట ఉదయ్ కుమార్, ఫటాన్ ఫరీద్,గోర, లీలా కుమార్, పసుల కృష్ణయ్య, మొగరాల గణేష్, సెన్నీరు కుప్పం శేఖర్, పత్తి మణి సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ ,బాల్ శెట్టి విజయ్ శేఖర్, డాక్టర్ శంకర్, మునికిష్టారెడ్డి, ఆర్కాట్ శేఖర్, ఆర్కాట్ ముత్తు, పూడి రవికుమార్, చింతామణి పాండు, లక్ష్మీపతి, కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, గంగాధరం, q , పాలమంగళం రవి, వల్లం గోపి, ఆర్కార్డ్ శంకర్, పెరుమాళ్ చౌదరి, శంకర్, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నరసింహులు, అశోక్ కుమార్, రోశయ్య, పట్టాభి, ఉదయ్ కుమార్, రామకృష్ణ, శ్రీనివాసులు, సునీల్ కుమార్, సుధాకర్, మైనార్టీ సెల్ నాయకులు మహబూబ్ బాషా, గఫూర్, ఫజల్, ఆరిఫ్, జీలానీ, సాగిరాభి, సాదిక్ బాషా,ఫిరోజ్ ,బావాజీ, షాకీర్, యాకూబ్, సాగర్ బి, షర్మిల ఠాగూర్, షఫీ, టైలర్స్ అసోసియేషన్ నాయకులు, చాంద్ భాష, ఆవుపాటి శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, కోటి, జుప్రుల, రాజా,నాగేంద్ర, పవిత్ర పాల్గొన్నారు.



## వైసీపీ ఎస్ ఇ సి సభ్యుడిగా సెంథిల్ కుమార్

**కుప్పం,మేజర్ న్యూస్:** వైసీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా కుప్పానికి చెందిన సెంథిల్ కుమార్ నియమితులయ్యారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉన్న సెంథిల్ వైసీపీ హయంలో కుప్పం రెస్కో ఛైర్మన్ గా పనిచేశారు. వైసీపీ అధినేత జగన్ ఆదేశాల మేరకు 114 మందిని ఎస్ ఇ సి సభ్యులుగా పార్టీ అధిష్ఠానం నియమించింది.

## కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కరువు-మాజీ డిప్యూటీ సీఎం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం లో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కరువైందని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మండిపడ్డారు. వెదురుకుప్పం మండలం దేవలంపేట లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారన్న విషయం తెలుసుకుని శుక్రవారం ఉదయం దేవళంపేట లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని తన పార్టీ కార్యకర్తలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలను పెట్టి వాటికి రక్షణ కల్పించే వారిని, కానీ కూటమి ప్రభుత్వం హయాంలో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కరువైందని అన్నారు. భారతదేశంతో పాటు ఇతర దేశాల్లో అంబేద్కర్ విగ్రహాలను పెట్టి పూజిస్తున్నారని, కానీ రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కరువైందని అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం దళితుల మనోభావాలను దెబ్బతీయటమేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కరువైందని, పోలీసుల వ్యవస్థలో పరిపాలన కొనసాగుతుందని ఆయన విమర్శించారు. హెూం శాఖ ద్వారానే పరిపాలన కొనసాగడం ఎంతవరకు సబబుని దుయ్యబట్టారు. జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దళితుడైనప్పటికీ అతని చుట్టూ ఉన్న అనుచరులే ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారుఅంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వ్యక్తులను అరెస్టు చేయకపోతే నెలలోపు ధర్నాలు, రాస్తారోకోలకు పూనుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



## కంగుందిలో పల్లె పండుగ సంబరాలు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని కంగుందిలో గాంధీ జయంతిని పురస్కరించుకొని పల్లె పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు ఘటించారు. ఈ సందర్భంగా గోకులం షెడ్ల నిర్మాణానికి ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందితే రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజ్ గోపాల్, శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం చైర్మన్ బి.ఎం.కే రవిచంద్రబాబు, సర్పంచ్ ధనశేఖర్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కడ అడ్వైజర్ రామచంద్రన్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.







## గాంధీజీ ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలి: ఎంపీడీవో చంద్రమౌళి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** గాంధీజీ ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని ఎంపీడీవో చంద్రమౌళి పిలుపునిచ్చారు. గురువారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో చంద్రమౌళి పూలమాలసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం, వైద్య పరికరాలు, విద్యా సామగ్రి, ఆరోగ్య భీమా ఇవన్నింటిపై పెద్ద ఎత్తున రాయితీలు ఇవ్వడం, కొన్నింటిపై జీరో శాతం జీఎస్టీ పరిమితం చేయడం అభినందించదగిన విషయమన్నారు. ఎంతో ప్రజల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ ఆలోచించే ప్రభుత్వాలకు మనం వెన్నంటే నిలబడాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద కీర్తిశేషులు ఆర్ఎస్ సదాశివరాజు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**– ఎంపీపీ లతా బాలాజీ నాయుడు**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మహిళలకు , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల రాష్ట్ర ప్రజలకు రక్షణ కరువైంది. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వదిలే ప్రసక్తే లేదు. చట్టం ముందు దోషిగా నిలబెట్టి కఠినంగా శిక్షించేందుకు పోలీసులు సహకరించాలి. కూటమి ప్రభుత్వంలో రాజ్యాంగం రాసిన డాక్టర్ అంబేద్కర్‌కి రక్షణ లేకుండా పోయింది.. ఈరోజు జరిగిన ఘటన సామాన్య ప్రజలకు సైతం రక్షణ లేకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నది. నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే తీవ్ర ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మానవహారం

**కార్వేటినగరం(మేజర్ న్యూస్):** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట సర్కిల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన సంఘటన బాధాకరమని నిప్పు పెట్టిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘ నాయకులు కార్వేటి నగరం గాండ్ల మెట్ట కూడలి వద్ద దళిత సంఘ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి క్యాండిల్ తో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తప్పు ఎవరు చేసిన కఠినంగా శిక్షించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు న్యాయం జరగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో దళితులకు మహిళలకు ఎక్కడ న్యాయం కానీ భద్రత కానీ లేదని అన్నారు.అంబేద్కర్ విగ్రహాలవస గట్టి బందోబస్ ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ విగ్రహంపై పెట్రోల్ పోసి కాల్చిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



## సచివాలయం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ 5 పిలుపు మేరకు జేఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగులు సమస్యలు పరిష్కారానికై ఈనెల 5 వతేది కడపలో నిర్వహిస్తున్న రాష్ట్ర విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం నాయకులు సుధీర్ బాబు, బొజ్జ ముని హరి కృష్ణ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూనియర్ లైన్మెన్ గ్రేడ్ 2లుగా ఉద్యోగాలు పొంది ఈనెల అక్టోబర్ 2 నాటికి ఆరు సంవత్సరాలు కాలం పూర్తి అయిందన్నారు. 6 సంవత్సరాలు కాలంలో 150 మందికి పైబడి విద్యుత్ యమపాషాలకు బలైపోయారని, మరో 300 మంది పైబడి విద్యుత్ ప్రమాదాలతో అంగవైకల్యం చెందారని వారన్నారు. ఇంతటి ఘోరమైన సంఘటనలు జరుగుతు న్నప్పటికీ విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం ఎనర్జీ అసిస్టెంట్ లు పట్ల ఏమాత్రం జాలీ, దయ చూపించకపోగా నూతన సర్వీస్ రూల్స్ పేరుతో మరిన్ని సమస్యలను సృష్టించి అందరికీ వెలుగులు నిచ్చే ఎనర్జీ అసిస్టెంట్ ఉద్యోగులు జీవితాలు చీకటిమయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయం ద్వారా ఉద్యోగం పొందిన వారిలో ఇప్పటికే చాలామందికి వారి మాతృ శాఖలో విలీనం చేసుకొని ఆ సంస్థలోని పాత ఉద్యోగులకు అమలు అయ్యే సర్వీస్ రూల్స్ అమనవుతూ ప్రమోషన్లు కూడా పొందడం జరిగిందన్నారు. కానీ ఒక్క ఎనర్జీ అసిస్టెంట్లకు మాత్రం విద్యుత్ సంస్థలోనే పాత ఉద్యోగులకు అమలు చేస్తున్న సర్వీస్ రూల్స్ అమలు చేయకుండా నూతన సర్వీసు రూల్స్ తీసుకుని వచ్చి ప్రమోషన్లకు నేటికీ నోచుకోకుండా అడ్డుపడుతున్నాయని వారన్నారు. మా అసోసియేషన్ ద్వారా గతంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తే విద్యుత్ యాజమాన్యం చర్చల ద్వారా పిలిపించి అతి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని కమిటీ కూడా వేసిందని ఆ కమిటీ రిపోర్టు కాల పరిమితి ముగిసి కూడా మూడు నెలలు గడుస్తున్నప్పటికీ బయట పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా విద్యుత్ యాజమాన్యం మా యొక్క సమస్యలను పరిష్కరించి తగు న్యాయం చేయాలని లేని పక్షంలో ఈ సమావేశంలోనే దృఢమైన నిర్ణయాన్ని తీసుకొని ముందుకు సాగాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశం జయప్రదం కోసం ప్రతి జేఎల్ఎం గ్రేడ్ 2 మిత్రులు సకాలంలో హాజరై జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని వారు పిలుపునిచ్చారు.

## పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు ధ్యేయంగా ఉండాలి

**– తెలుగుదేశం నేత జి విజయ్ కుమార్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి 156 వ గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హి సేవ -2025 లో భాగంగా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సూచనలు మేరకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియపరుస్తూ గాంధీ ఈ దేశానికి చేసిన సేవని స్మరించుకుంటూ గాంధీ స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇచ్చేవాడని స్వచ్ఛంగా ఉంటే ఈ దేశం ఎంతో ప్రగతి సాధిస్తాదని తెలియజేశారని తెలిపారు, ప్రతి ఒక్కరూ వారి వారి పరిసరాలను వారి ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి పట్టణం



ప్రముఖశైవక్షేత్రమని రోజూ వేల మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారని శ్రీకాళహస్తి పట్టణం స్వచ్ఛంగా శుభ్రంగా ఉన్నట్లయితే వారు వారి వారి ప్రాంతాలకు వెళ్లి శ్రీకాళహస్తి గురించి చెప్పుకుంటారని ముఖ్యంగా ప్రతి కుటుంబంలో ఏదో ఒక శుభకార్యం జరుగుతుందని కోరారు. ఈ సందర్భంగా కుటుంబంలో ప్రతి ఒక్కరు ప్రతి ఏటా ఒక చెట్టు నాటేదట్లు అలవాటు చేసుకోవాలని కోరారు. వృక్షో రక్షిత రక్షితః అని ఎందుకన్నారంటే చెట్లను మనం కాపాడినట్లయితే అవి మనల్ని కాపాడుతాయని తెలియజేశారు తదుపరి మున్సిపల్ సిబ్బందికి పారిశుద్ధ కార్మికులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, క్లస్టర్ ఇంచార్జి గాదిపాకుల గోపీనాథ్, పోలూరు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, శివారెడ్డి, నెమల్లూరు సుబ్రహ్మణ్యం, షకీరాలి, రామచంద్రయ్య, భరత్, దొరబాబు, జహీర్, రఫీ, ముజీబ్, సాజిత్, అగ్రహారం చంద్ర, గుత్తా విజయ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా పారిశుద్ధ కార్మికులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంట కార్మికుల జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పనకు పోరాటాలకు సిద్ధం కావాలి

**– ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు డిమాండ్**

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** నిత్యావసర ధరలు పెరుగుదలకు అనుగుణంగా విద్యార్థులకు ఇచ్చే మెస్ బిల్లులు పెంచాలి. త్తూరు ఏఐటీయూసీ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల విస్తృత స్థాయి సమావేశం ఎఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా నాయకురాలు జయ లక్ష్మి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఈరోజు మధ్యాహ్న భోజనం కార్మికులు స్కూల్ పిల్లలకు వంట చేసి పెడుతూ కనీసం రోజుకు వంద రూపాయలు వేతనంతో వాళ్ల కుటుంబాలు ఏ విధంగా పోషించాలని అన్నారు ఈరోజు నిత్యావసర ధరలో రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ బిల్లులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ రోజు మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు వారికి ఉద్యోగ భద్రత కానీ వేతనాలు పెంచడం కానీ గుర్తింపు కార్డులు ఇవ్వడం గానీ కనీసం గ్రాజువిటీ కూడా అమలు చేయకపోవడం బాధాకరమైన విషయం. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్నం భోజనం కార్మికులకు వేతనాలు పెంచి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటానికి సంసిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు జరిగింది. చిత్తూరు జిల్లా మధ్యాహ్నం భోజన పథకం యూనియన్ జిల్లా అధ్యక్షురాలుగా రేష్మ (కార్వేటినగర్) జిల్లా కార్యదర్శిగా రమాదేవి ( చిత్తూరు) జయలక్ష్మి ( చిత్తూరు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ (విజయపురం) డిప్యూటీ జనరల్ సెక్రటరీగా మరి కోశాధి కారిగా మనిమేగల (చిత్తూరు) సహాయ కార్యదర్శులుగా మల్లీశ్వరి లత స్వప్న ఉపాధ్యక్షులుగా రాజేశ్వరి లక్ష్మి సెల్వీ కమిటీ సభ్యులుగా కుప్పమ్మ మంజుల వనిత వేణి అరుణ మొత్తం 25 మందితో జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. జిల్లాలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పైన నూతన కమిటీ వారి సమస్యలు పరిష్కారానికి ముందుండాలని కొత్త నాయకత్వాన్ని అభినందిస్తూ మీరు చేయి పోరాటాలకు ఏఐటీయూసీ జిల్లా సమితి పూర్తి సహకారం అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు, స్కూల్ ఆయమ్మల జిల్లా కార్యదర్శి జయ కుమారీ గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోవింద్ స్వామి, మహిళా సంఘం కార్యదర్శి విజయ్ గౌరి ఏఐటీయూసీ నాయకులు రఘు మోహన్ బాలాజీ భోజన కార్మికులు పాల్గొన్నారు.







## అన్నదానానికి మించినదానం మరొకటి లేదు
## కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య

**ఓజిలి, మేజర్ న్యూస్:** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య అన్నారు.కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్యఆధ్వర్యంలో కురుగొండ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి గుడిలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన హాజరై అన్నదాన కార్యక్రమంలో 500 మందికి ఆయన చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమం లో పాల్గొని భక్తులకు ప్రజలకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నాం-డీఎస్పీ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవళంపేటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు అంటించిన సంఘటనలో అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు నగరి డిఎస్పి మహమ్మద్ అజీజ్ తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారని బొమ్మేపల్లి పంచాయతీ కార్యదర్శి రాము వద్ద ఫిర్యాదు స్వీకరించినట్లు డిఎస్పీ తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణలో భాగంగా అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ విషయంపై వేగంగా స్పందించిన చిత్తూరు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డి.ఎస్.పి మహమ్మద్ అజీజ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసి, విగ్రహం దగ్గర సీసీ కెమెరాలు ద్వారా నిఘాఉంచి, అలాగే ప్రజలకు ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూసుకుంటామని భరోసా కల్పించారు. వీలైనంత త్వరగా ఈ చర్యకు కారణమైన వారిని గుర్తించి వారిని అరెస్టు చేసి వారికి తగిన శిక్ష పడేటట్లు చూస్తామని తెలియజేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చిన ఘటన చాలా దారుణమైనది



**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చిన ఘటన చాలా దారుణమైనది.జీడి నెల్లూరు నియోజకవర్గం, వెదురు కుప్పం మండలం, దేవలం పేటలో గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చడం అమానుషమైన చర్య అని నేను గట్టిగా నిరసిస్తున్నాను.ఈ ఘటనపై జిల్లా ఉన్నతా ధికారులు తక్షణమే విచారణ జరిపి, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.అంబేద్కర్ గారు అందరికీ సమానత్వం, న్యాయం, మనకున్న హక్కులు ప్రసాదించిన గొప్ప వ్యక్తి. ఆయన విగ్రహాన్ని అవమానించడం అంటే ప్రజల మనసులను అవమానించినట్టే.ఈ దౌష్ట్యానికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టకూడదు.వెంటనే చర్య తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను.లేనిపక్షంలో మేము రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని వైకాపా మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు తెలిపారు.

## గ్రామానికి వెళ్లేందుకు దారి కల్పించండి మహాప్రభు



**పెనుమూరు మేజర్‌న్యూస్:** ఏళ్లుగా తరబడి గ్రామానికి వెళుతున్న దారిని తమ భూమి అంటూ అడ్డుకుంటున్నారంటూ మండలంలోని చార్వగానిపల్లి పంచాయతీ పరిధిలోని సిఎస్ అగ్రహారం గ్రామస్తులు బిసి కులస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు శుక్రవారం తహసీల్దార్కార్యాలయంలో రెవెన్యూ అధికారి ఆర్ఐకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినతిపత్రంలో మా పూర్వికులు తమ గ్రామానికి చెందిన భూమిని ఎల్ పి ఏం 424 లో 28 సెంట్లు కేటాయించారని అయితే ఆ భూమికి వారు డికేటీ పట్టా పొంది ఉన్నారు అయితే రికార్డులో కూడా దారి ఉందని రాసివ్వలేదని, ఇప్పుడు మళ్లి దారి కూడా తమదే అంటూ ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. గ్రామానికి అత్యవసరం కావలసిన 108 వాహనం, పాల వ్యాన్ వంటి వాహనాలు రాలేవు, అత్యవసర సమయంలో కూడా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కావున పెనుమూరు తహసీల్దార్, జిల్లా పాలన అధికారి చొరవ తీసుకోని వెనుకబడిన తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీసైనికుడు మునికృష్ణారెడ్డి, రవిశంకర్, శ్రీధర్, మాధవన్, సురేష్, సాయి, తులసిరామ్, హరికృష్ణ, రోసిరెడ్డి, వినయ్, శివరాం, బాబు, పరశురామ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి పేర్కొన్నారు. శుక్రవారం వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ తగ్గింపు అనే నినాదంతో ర్యాలీని కలెక్టరేట్ ఆవరణ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూవ్యవసాయం అనుబంధాల రంగాల రైతులకు యంత్రాలపై జీఎస్టీ12 శాతం నుండి5 శాతం తగ్గింపు జరగడం వలన వారి జీవన ప్రమాణాలుమెరుగుపడుతుందని తెలిపారు. వ్యవసాయ పరికరాలైన : ట్రాక్టరు, టైర్లు, పంపులు, హార్వెస్టర్లపై పన్నును గతంలోని 12 - 18 శాతం నుండి5శాతంకుతగ్గించడమైనది. ఉదాహరణరూ 6 లక్షలు విలువైన ట్రాక్టర్ పై పన్ను తగ్గింపు ద్వారా రూ 42000 ఆదా అవుతుంది. బయో పురుగుల మందులపై పన్ను5 శాతంకు తగ్గించబడినది. పాడి ఆక్వా కల్చర్: పాలు జున్నుపై పన్ను పూర్తిగా మినహాయించబడినది. వెన్న నెయ్యి వంటి ఉత్పత్తుల పై పన్నును5 శాతం కు పరిమితం చేశారు. నీటి పారుదల 2 సౌర పరికరాలపై డ్రిప్ స్పీకర్ల పై పన్నును 5 శాతం పన్నును పరిమితం చేయబడినది తెలిపారు.ఈ ర్యాలీ కొత్త కలెక్టరేట్ నుండి సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్ అనే వినాదంతో గిరింపేట లోని పాత కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో ప్రజల భాగస్వామ్యం కీలకం

**- టిడిపి తిరుపతి పార్లమెంటు బీసీ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్**

**ఓజిలి ,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, పంచాయతీల్లో అభివృద్ధికి గ్రామ సభలు కీలకమని ఓజిలి టీడిపి సీనియర్ నేత, టీడీపీ తిరుపతి పార్లమెంటు బీసీ కార్యదర్శి పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక సచివాలయంలో ఓజిలి పంచాయతీ అభివృద్ధిపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సంబంధించిన



అనేక కీలక నిర్ణయాలు గ్రామసభల్లోనే తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడు తన ఆలోచన, అభిప్రాయాలను గ్రామసభలో వ్యక్తం చేయడం ద్వారా పారదర్శక నిర్ణయాలు వెలువడతాయని తెలిపారు. గ్రామస్థుల అవసరాలు, సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలు, ఇవన్నీ గ్రామసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటేనే అసలైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రజలంతా సమగ్రంగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామసభను కేవలం ఒక అధికారిక కార్యక్రమంగా కాకుండా ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబించే వేదికగా చూడాలని ఆయన సూచించారు. అలాగే, గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు గ్రామ ప్రజలు తమ సమస్యలకు పరిష్కారాలు పొందగలరని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరి హాజరు, ప్రతి ఒక్కరి సూచన గ్రామ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఎంతో విలువైనది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నయ్య, కార్యదర్శి కస్తూరయ్య, పొదుపు లక్ష్మి మహిళలు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ 50వ వార్షికోత్సవ వేడుకలు

**- 250 మంది విద్యార్థులకు 50 లక్షలు ఉపకార వేతనాలు**

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పేటమిట్టలో50వశ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ వార్షికోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతిభకలిగిన ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలోతమవంతుసహాయ సహకారాలుఅందించాలనే నెపంతో కీర్తిశేషులుమాజీఎంపీ పాటూరి రాజగోపాల్నాయుడు స్ఫూర్తితో డాక్టర్ రామచంద్ర నాయుడు శ్రీకృష్ణదేవరాయ విద్యాసాంస్కృతిక సంఘాన్ని స్థాపించి, అందులో ఎంతో మందిదాతలనుభాగస్వాములుగా చేసి, పదవ తరగతిలో ప్రతిభకనపరచిన విద్యార్థులకు మరియు ఇంటర్, డిగ్రీ , బీటెక్, సిఏ మొదలైన కోర్సుల్లో ప్రతిభ కనపరచిన 250మంది విద్యార్థులకు 50లక్షలరూపాయలు ఉపకారవేతనాలను అందించారు. ఈసమావేశంలో మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి ఇటీవల తాను రాసిన స్వీయచరిత్రపుస్తక ఆవిష్కరణ జరిగింది.ఆ పుస్తకం మొదటి ముద్రణలోని 5000 పుస్తకాలు అమ్ముడయ్యాయి.ఆ పుస్తకాల ద్వారావచ్చిననగదునుగతసంవత్సరము అక్షరాల 50 లక్షల రూపాయలు, ఈ ఏడాది 50 లక్షల రూపాయలు మొత్తం కలిపి కోటి రూపాయలు పేద విద్యార్థుల చదువుకు ఉపయోగపడాలనేసదుద్దేశంతో ఆమొత్తాన్ని ట్రస్టుకు విరాళంగా అందించడానికి చాలా సంతోషపడుతున్నామని అదేవిధంగా ఇది నా డబ్బు కాదు, పదివేల మంది చేతుల ద్వారా విరాళంగా అందించారు ఈసంస్థద్వారాలబ్ధిపొందుతున్న విద్యార్థులు అందరూ కూడా ఉన్నత శిఖరాలకు అధిరోహించాలనిదీవిస్తున్నాని తెలిపారు అమర రాజా సంస్థల అధినేత రామచంద్ర నాయుడు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా 1968లో 1000 రూపాయల పెట్టుబడితో ఈ ట్రస్ట్ ను స్థాపించగా నేడు 10 కోట్లు దాటింది. విద్యార్థులు భవిష్యత్తులో స్థిరపడి ఈ సంస్థకు మరింత చేయూతనిస్తే మరి కొంతమందికి సహాయం చేయవచ్చని సూచించారు.ఈ ట్రస్ట్ కువిరాళాలు అందజేస్తున్న దాతలకుకృతజ్ఞతలు తెలిపారు.శ్రీ కృష్ణ దేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ అధ్యక్షురాలు అయిన డాక్టర్ గౌరినేని రమాదేవి మాట్లాడుతూ లబ్ధి పొందిన విద్యార్థులందరూ చక్కగాచదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నాననిఅన్నారు. సరస్వతీపుత్ర బిరుదాంకితులు, టి.టి.డి అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డా.మేడసాని మోహన్ మాట్లాడుతూ వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఆదుకుంటున్న గల్లా కుటుంబాన్ని ముందుగా అభినందించారు.ఈ సంస్థకు విరాళాలుఇచ్చితమదాతృత్వాన్నిదాటుతున్నవారందరినీ అభినందించారు విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.ప్రణీత్ పెనుమాడు డైరెక్టర్ ఆప్ ఎడిపై విద్యాసంస్థలఅధినేతమాట్లాడుతూవిద్యార్థులకువిలువలతో కూడిన విద్య ఎంతైనా అవసరం అని గుర్తించి గల్లా రామచంద్ర నాయుడు పేద విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతోఈ సంస్థను స్థాపించి ఉపకారవేతనాలుఅందించడం ఎంతోప్రశంసనీయంతెలిపారు. ఈసందర్భంగా మంగళవిద్యాలయవిద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో సంస్థకార్యదర్శి మహదేవనాయుడు, కార్యవర్గసభ్యులు సతీష్ రాళ్ళపల్లి, బాలాజీ కిరణ్. ప్రణీత్ సుధీర్ డా.ప్రసాద్, ఉమాకాంత్, పేట ప్రణీత్ సుధీర్మిట్ట సర్పంచ్ గల్లా రాధాక్రిష్ణ ఎగ్జిక్యూటివ్మెంబర్స్, దాతలు, ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.





## మందు తాగి వాహనం నడిపితే జైలుకే

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు తిరుపతి ట్రాఫిక్ డియస్పి పర్యవేక్షణలో, తిరుపతి పట్టణంలో రోడ్ యాక్సిడెంట్లను తగ్గించడానికి ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడింది. తాగి వాహనం నడుపుతున్న వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయగా, మొత్తం 10 కేసులు నమోదు చేయడం జరిగింది 4వ అడిషనల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతి గ్రంధి శ్రీనివాస్ కోర్టులో 10 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు శిక్ష విధించారు. ముగ్గురికి 2 రోజులు, ఒకరికి 10 రోజులు జైలు శిక్ష విధించబడింది. 10 మందికి ఒక్కోరు 10,000 జరిమానా విధించబడింది, మొత్తం రూ.1,00,000.జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో, ట్రాఫిక్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ రోడ్ల భద్రత కోసం అప్రమత్తంగా ఉందని ట్రాఫిక్ పోలీస్‌లు తెలిపారు.

## వినియోగదారుల సేవే పరమావధి

**తిరుపతి సిటీ,మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా వినియోగదారుల



సేవే పరమావధిగా భావించి విద్యుత్ ఉద్యోగులు వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ నిలయం)లో గురువారం మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సిఎండి కె.సంతోష రావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గంలోనే అనేక ఉద్యమాలను చేపట్టి వాటిని విజయవంతం చేశారని తెలిపారు. ఉద్యమాల్లో గాంధీజీ అవలంభించిన మానవతావాదం, అహింస,శాంతి సిద్ధాంతాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. భారతదేశంలో మాత్రమే కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించడం గొప్ప విషయమని వివరించారు.నేటి సమాజంలో యువత గాంధేయ మార్గాన్ని అనుసరిస్తూ సమాజాభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ టెక్నికల్ హెచ్‌ఆర్ డికె.గురవయ్య,డైరెక్టర్/ప్రాజెక్ట్స్,ఐటి పి.అయూబ్ ఖాన్, జనరల్ మేనేజర్లు ఎం.కృష్ణారెడ్డి, సిహెచ్ రామచంద్ర రావు, డి.సురేంద్రరావు, పివి.సుబ్బారావు,వై. వెంకటరాజు, ఎస్ఇ సివిల్ డి.తిరుమల రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లోక శ్రేయస్ కోసమే మహా చండి హెూమం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు సమీపంలో గల శ్రీశక్తి పీఠంలో అఖిల భారత హిందూ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జివిఆర్ శాస్త్రి గురువారం మహా చండీ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి స్థానిక శ్రీ శక్తి పీఠం పీఠాధీస్వరి రమ్యానంద భారతి మాతాజీ లను కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు. పీఠానికి వచ్చిన వారికి పీఠాధిపతులు పండితులు మరకత శక్తి కాళీదేవి ప్రత్యంగిరా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. పట్టు వస్త్రాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ కోసం మహా చండీ హెూమాన్ని చేసినట్లు చెప్పారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అన్న విధాల అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాల వైశాన్సర్, తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ విభీషణ శర్మ అపోలో హాస్పిటల్స్ ఫైనాన్స్ అధికారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశక్తి పీఠం కార్యనిర్వాహకులు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వరిగా కొలువుతీరిన బోయకొండ గంగమ్మ

### ముగిసిన దసరా ఉత్సవాలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న



దసరా మహెూత్సవాలు ముగిశాయి. చివరి రోజున అమ్మవారు రాజ రాజేశ్వరి దేవిగా కొలువు తీరారు. ఉదయాన్నే ఆలయ అర్చక వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాలు అలంకరణ నిర్వహించారు. అనంతరం అమ్మవారు రాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చివరి రోజున వాయల్పాడుకు చెందిన రఘురామిరెడ్డి, శ్రీదేవి, వంశీ ప్రియ ,సోమిత్ రెడ్డి, ప్రతి సంవత్సరము లాగునే ఈ సంవత్సరం సైతం రూ లక్ష రూపాయలు చెల్లించి ఉభయ దారులుగా పాల్గొన్నారు. అదే విధంగా తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి సుగుణలు దసరా మహెూత్సవాలలో అన్ని అలంకరణలకు ఉభయదారులుగా వ్యవహరిం చారు. ఉభయ దారులను యాగశాలలో జరిగిన హెూమాలందు భాగస్వాములు చేసి పూర్ణాహుతి గావించారు. ఈఓ ఉపకమిషనర్ ఏకాంబరం వారికి అమ్మవారి ప్రతిమ తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. ఆలయ అర్చకులు,అధికార సిబ్బంది సేవలందించారు.

## వేడుకగా చక్రస్నాన ఘట్టం

**పుష్కరణిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు**
**మహా పూర్ణాహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు**
**అందరి సహకారంతో ఉత్సవాలు విజయవంతం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట కళ్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో చివరి రోజున గురువారం ఉదయం శాస్త్రోక్తంగా చక్రస్నానం క్రతువుని నిర్వహించారు. ఈ క్రతువులో చక్రతాళ్వార్‌కు పుష్కరణిలో పవిత్రస్నానం చేయించగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో భక్తులు పెద్ద ఎత్తున పుణ్యస్నానాలను ఆచరించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి కంకణ దారులైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి రఘునాథరెడ్డిలు పుష్కరణిలో పుణ్యస్నానాలు ఆచరించిన తరువాత అదే రోజున సాయంత్రం ప్రధాన ఆలయం ముందున్న ధ్వజఅవరోహణంలో పాల్గొని యాగశాలలో జరిగిన మహా పూర్ణాహుతితో ఉత్సవాలకు ముగింపు పలికారు. గురువారం ఉదయం శ్రీవారి ఆలయం సమీపంలోని పుష్కరిణి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుడు, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. అనంతరం పుష్కరిణిలోకి సుదర్శన చక్రాన్ని తీసుకువెళ్లి పవిత్ర స్నానమాచరింపజేశారు. గురు వారం రాత్రి తిరుచ్చి వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరునితో పాటు చక్రతాల్వార్‌లు ఆలయం మాడ వీధుల్లో విహరించి మహాపూర్ణాహుతిని పూర్తి చేసుకొన్న తరువాత యాగశాలలో కుంభం జలం ద్వారా గర్భాలయంలోకి సంప్రోక్షణ చేశారు. ఈ మహా పూర్ణాహుతితో 9 రోజుల పాటు వైభవంగా సాగిన బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి.





**అండగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు...** తుమ్మలగుంట కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి కృషి చేసిన భక్తులు, సహకరించిన గ్రామస్తులు, చంద్రగిరి వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్వీ జూ పార్క్‌లో ఐఏఎస్ అధికారి సమీక్ష

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్వి జూపార్క్‌లోని సదుపాయాలు, జంతు సంరక్షణ ప్రమాణాలు అలాగే అక్కడ పక్షులు జంతువులకు జరుగుతున్న సంరక్షణ కార్యక్రమాలను సమీక్షించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారి కాంతిలాల్ దాండే గురువారం జూ పార్కుకు విచ్చేశారు. ఆయన తన పరిశీలన సమయంలో పార్కు నందు కార్యాచరణ మరియు సంరక్షణ యూనిట్లపై ఆసక్తి కనబరిచారు. గాయమైన, తల్లి లేని వన్య జీవుల పునరావాసంలో క్లిష్టమైన పాత్ర పోషించే జంతు రక్షణ కేంద్రాలు (ఏఆర్సి 1,2) యొక్క కార్యాచరణ మరియు విజయాల గురించి వారికి వివరణాత్మక బ్రీఫింగ్ ఇచ్చారు. రక్షించబడిన బెంగాల్ టైగర్ పిల్లలను గమనించడంతోపాటు ఆరోగ్యం ఆహారం అలాగే జరుగకాలిక పునరావాస ప్రణాళికల గురించి దాండే వివరించారు. అలాగే పెద్ద జంతువు యొక్క ఆవాసం మరియు నిర్వహణ క్రోటా కాల్ లను అంచనా వేశారు. కొత్తగా వచ్చిన జంతువులతో పాటు వైద్య పరీక్షలో ఉన్నటువంటి జంతువుల నుంచే ద్రవ్యగతం (క్వారంటైన్) సదుపాయాన్ని సందర్శించారు.రెడ్ నెట్ వాళ్ళ బి, మీర్ కార్ట్స్ వంటి అనేక విదేశీ అపురూప జాతులను గమనించిన దాండే..ప్రత్యేక యూనిట్లో ఉన్నత స్థాయి జంతు సంరక్షణ మరియు పరిశుభ్రతను నిర్వహించిన జూ సిబ్బందిని అభినందించారు. దీంతోపాటు జంతు సంరక్షణ యొక్క తిన్నత ప్రమాణాలను కాపాడుకుంటూ సందర్శకులు అనుభవాన్ని మరింత మెరుగుపరచడం కోసం తన అమూల్యమైన సూచనలను అందజేశారు. జూ పార్కులో భవిష్యత్ అభివృద్ధి, ప్రణాళికల గురించి అధికారులతో ఆయన చర్చించారు.



## ఖైదీల సంక్షేమం జిల్లా యంత్రాంగం బాధ్యత : కలెక్టర్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరికీ విలువలు అవసరమని, ప్రతి మనిషికి ఉన్న విలువలను బట్టే సమాజంలో స్థానం ఉంటుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురు వారం గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక పాత కలెక్టరేట్ వద్దగల సబ్ జైల్ నందు ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ , 11వ అదనపు జిల్లా జడ్జి డాక్టర్. యెన్. శ్రీనివాస రావు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎంవిఎన్ పద్మజ పాల్గొనడం జరిగినది,ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు పర్యవేక్షనాదికారి కె. వెంకట రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ కార్యక్రమము నందు మొదటగా పర్యవేక్షణాధికారి జైలు నందు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను గౌరవ అతిదులకు వివరించడం జరిగినది తదనంతరం 11వ అదనపు జిల్లా జడ్జీ డాక్టర్. యెన్.శ్రీనివాసరావు ముద్దాయిలను ఉద్దేశించి తన ప్రసంగములో " ఖైదీలు క్షనికావేసానికి లోనై తప్పులు చేయడం జరుగుతుంది ఈ తప్పులు మల్లి పునరావృతం కాకూడదని తెలిపారు చిత్తూరు స్థానిక శాసన సభ్యులు శ్రీ గురజాల జగన్మోహన్ గారు మాట్లాడుతూ మనము పెరిగే వాతావరణము, సమాజము, స్నేహితులు, వయస్సును బట్టి తప్పులు చేయడం జరుగుతుంది అని చెప్పడమైనది మరియు ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదని మంచి నడవడికతో మెలగాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విలువలు అవసరమని, ప్రతి మనిషికి ఉన్న విలువలను బట్టే సమాజంలో స్థానం ఉంటుందని తెలిపారు.ఖైదీలు ఆవేశంలో చేసిన తప్పులతో జైల్‌లో శిక్షను అనుభవిస్తుంటే, మీ కుటుంబ సభ్యులు ఎంతో భాధను అనుభవిస్తున్నారని ఈ విషయాలను తెలుసుకొని మీలో మార్పు రావాలని తెలిపారు. ఖైదీలు వారి శిక్షల గురించి ఆలోచించనవసరం లేదని అహింస కరుణ సత్యం మార్గాల్లో నడవడానికి ఇది ఒక మంచి అవకాశం అని, మీ యొక్క పర్సనాలిటీ డెవలప్ మెంట్ చేసుకున్నందుకు జైల్ లో ఉన్న సదుపాయాలను వినియోగించు కుని మంచి మార్గంలో నడవాలని, జీవితం లో తప్పులు సహజమని అ తప్పులు సరిదిద్దుకోవడానికి వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. చేసిన తప్పులను సరిదిద్దుకొని ఒక్కొక్క అడుగు వేస్తూ మంచి మార్గంలో నడిచే విధంగా మార్పు రావాలన్నారు. అనంతరం అతిధులతో జైలు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో కె.వెంకటరెడ్డి, పర్యవేక్షణాధికారి, ఆర్.శ్రీనివాసులు, జైలర్, జి.కుమార స్వామి, జైలర్, వి.అంజినాయక్, డిప్యూటీ జైలర్, జె.సుబ్రహ్మణ్యం, డిప్యూటీ జైలర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి శుక్రవారం ఆరడి గుంట పంచాయతీ పెద్ద కొండచర్ల గ్రామంలోని తన శ్రేయోభిలాషి శ్రీనివాసులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్, ఏ.ఎం.సి డైరెక్టర్లు శంకర్, మాసెన్న, క్లస్టర్ ఇంచార్జి గంగాధర్, కూటమి నాయకులు రాంబాబు, భూపతి, రాఘవ, నందు, హరి, రెడ్డప్ప, మహేంద్ర, చంద్ర, జ్ఞానేంద్ర, వీరభద్ర స్వామి, రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## సినిమా షూటింగ్ పూజలో పాల్గొన్న చల్లా రామచంద్రారెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి శుక్రవారం హైదరాబాదులోని అన్నపూర్ణ స్టూడియో నందు నూతనంగా నిర్మిస్తున్న ఒక సినిమా షూటింగ్ పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## శక్తి స్వరూపిణిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం ఓఎస్డి



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓఎస్‌డి మధుసూదన్ ఆయన సతీమణి కుటుంబసభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈఓ ఉపకమిషన్ ఏకాంబరం ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి రాజరాజేశ్వరిగా కొలువుతీరిన అమ్మవారి దర్శనంభాగ్యం కల్పించారు. అనంతరం యాగశాలలో వివిధ హెూమాలందు పాల్గొన్నారు. చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పుంగనూరు చౌడేపల్లి సింగిల్ విండో అధ్యక్షులు పగడాల రమణ పగడాల హరి ,ఎన్ఆర్ఐ రాయల్ కుమార్ ,కూటమి పార్టీల నాయకులు ఆయనకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## రీసర్వేలను విజయవంతం చేయండి




**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని అన్ని రకాల భూములను ఫేస్ త్రి రీసర్వేలో భాగంగా సర్వే చేసే ప్రక్రియను శనివారం నుంచి ప్రత్యేక బృందాల ద్వారా చేపడుతున్నామని దీన్ని విజయవంతం చేయాలని తాసిల్దార్ సిహెచ్ హరికృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ నందు రిసర్వ్ జరుగు విధానమును, రి సర్వే వలన లాభాలను రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఇతర ప్రజాప్రతినిధులు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,మండల సర్వేయర్ గ్రామ రెవెన్యూ అధికారి ,గ్రామ సర్వేయర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాములవారికి, గంగమ్మకు విశేష పూజలు



**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల దళిత వాడలో గల గ్రామదేవత గంగమ్మ, అదేవిధంగా సీతారాముల విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు. దసరా మహెూత్సవాన్ని సందర్భంగా చివరి రోజున ఆలయాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. అడవి రమణ ఆధ్వర్యంలో వేద పండితులు సాయికృష్ణ చే ఉదయాన్నే ఆలయాలలోని దేవతామూర్తులకు విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు. రాత్రి ఇంటికి ఒకరు చొప్పున పూజకు వచ్చి పూజలో పాల్గొన్నారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## నారా గిరీష్‌ను సన్మానించిన తాతయ్యగుంట గంగమ్మగుడి చైర్మన్



**తిరుపతి, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కుమారుడు నారా గిరీష్ ను శుక్రవారం తాతయ్య గుంట గంగమ్మగుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించారు. అంతకు మునుపు మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు సతీమణి ఇందిరమ్మను కూడా మహేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాప్ చైర్మన్ రవి నాయుడు కూడా పాల్గొన్నారు. ఈనెల ఏడో తేదీన నారావారిపల్లె కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రానున్న సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు తో పాటు తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వెళ్లారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు జయరామరెడ్డి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని శుక్రవారం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు టి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఇటీవల జయరామిరెడ్డిని తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా నియమించిన విషయం తెలిసిందే. అంతకు మునుపు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మను కూడా జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయరాం రెడ్డి వెంట తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ ఆర్ ముని రామయ్య, టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి చెంబకూరు రాజయ్య, టిడిపి తిరుపతి నగర



బీసీ సెల్ అధ్యక్షులు విశ్వనాథం ఉన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం

### విక్రయించినా, వినియోగించినా జరిమానా
### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు




**కుప్పం,మేజర్ న్యూస్:** స్వర్ణ కుప్పం – స్వచ్ఛ కుప్పం కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2వ తేది నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడరాదని అలా వాడిన వారికి రూ.1000/– జరిమానా విదించడం జగిదిందని 10 కేజీల సింగిల్ యూస్ ప్లాస్టిక్ రికవరీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.కుప్పం పురపాలక సంఘం పరిధిలోని దుఖానాల యజమానులు మరియు వినియోగదారులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడరదని కుప్పం పురపాలక సంఘములో స్వర్ణ కుప్పంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి అందరూ తమ వంతు కృషి చేయాలని మునిసిపల్ కమిషనరు పత్రికా ముఖంగా తెలియజేసారు. ఆయన మాట్లాడుతూ రేపటి నుండి కుప్పం పురపాలక సంఘమ పరిధిలో ప్రతి రోజూ పురపాలక సంఘం అధికారులు తనికీ ఉంటుందని ఇందుకు దుకాన యజమానులు సహకరించి దుఖానాలలో, హెూటళ్ళలో, కూరగాయలు షాపులలో మరియు ఇతర షాపులలో ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని తెలియజేసారు.

## అంబేడ్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సత్యవేడు మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం డిమాండ్ చేశారు.జీడీ నెల్లూరు నియోజకవర్గం, వెదరుకుప్పం మండలం, దేవళంపేటలో గుర్తు తెలియని వ్యక్తులు అంబేడ్కర్ విగ్రహాంను కాల్చడం అమానుషమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్.పీ, ఉన్నతాధికారులు వెంటనే అంబేడ్కర్ విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని, అలాగే దీనికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు, పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యేలు థామస్, కే.మురళి మోహన్, తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు సి.ఆర్.రాజన్ పాల్గొన్నారు.



## కనకదుర్గ అవతారంలో వైష్ణవి దేవి

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి అనంతరం కనక దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ధర్మవరం ,పుంగనూరు, చౌడేపల్లి, చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈరోజు ఉభయదారులుగా ధర్మవరానికి చెందిన భార్గవ్ రెడ్డి ధర్మపత్ని లిఖిత పుదీపట్లకు చెందిన గుర్రప్ప ధర్మపత్ని నీలమ్మగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## రిటైర్మెంట్ అనేది జీవితంలో ఒక భాగం... ఆత్మీయ వీడ్కోలు పలికిన ఎస్పీ

### సుదీర్ఘ కాలం పోలీస్ శాఖకు చేసిన సేవలకు మీకు, మీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు
### రిటైర్మెంట్ తర్వాత మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించిన ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ నెలలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు శుక్రవారం స్థానిక పోలీస్ అతిథి గృహం కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా సన్మానం చేసి, జ్ఞాపికలను అందజేసి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దాదాపు 43 సంవత్సరాలు పోలీస్ శాఖలో వి.విశ్వనాథ నాయుడు, సి. రవి బాబు, సి.శ్రీనివాసులు అంకితభావంతో, క్రమశిక్షణతో, నిబద్ధతతో సేవలు అందించారు. మిమ్మల్ని సన్మానించడం ఒక ప్రత్యేకమైన అనుభూతి. మీరు పోలీస్ శాఖకు మాత్రమే కాకుండా మీ కుటుంబానికి కూడా మంచి పేరు తెచ్చారు. మీ కృషి, సేవలు ఎల్లప్పుడూ చిరస్మరణీయంగా నిలుస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.వెంకట్రావు (పరిపాలన), రమణారెడ్డి (ఆర్ఐ), పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమశేఖర్, శంకర్ రెడ్డి, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నియోజకవర్గం ప్రశాంతంగా ఉండేలా చూడాలి ఎమ్మెల్యే

### ఎస్పీ సుబ్బారాయుడును కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం

**సత్యవేడు మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం ప్రశాంతంగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా ఎస్పీ సుబ్బారాయుడును కోరారు. శుక్రవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే ఆదిమూలం తిరుపతిలోని ఎస్పీ కార్యాలయానికి చేరుకొని ఎస్పీ సుబ్బరాయుడును మర్యాద పూర్వకంగా కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. రెండవసారి తిరుపతి ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుబ్బరాయుడుకు ఎమ్మెల్యే ఆదిమూలం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది ఎస్సీ వెనుకబడిన నియోజకవర్గమని, తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతంలో ఉందని ఎస్పీకి వివరించారు.వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ఎలాంటి శాంతి భద్రత సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తన వినతులకు ఎస్పీ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.



## కుప్పం మున్సిపాలిటీకి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర-2025 అవార్డుకు కుప్పం మున్సిపాలిటీ ఎంపికైంది. మొత్తం 21 క్యాటగిరిలో జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది. రాష్ట్రస్థాయిలో 69, జిల్లాస్థాయిలో 1257 అవార్డులు ఇవ్వనుంది. ఇందులో రాష్ట్రస్థాయిలో 6 మున్సిపాలిటీలు 6 గ్రామపంచాయతీలను ప్రభుత్వం రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపిక చేసింది. ఇందులో కుప్పం మున్సిపాలిటీ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈనెల 6వ తేదీన విజయవాడలో స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డును కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అందుకోనున్నారు.



## కుప్పం డివిజన్‌లో 30 పోలీస్ యాక్ట్ అమలు: డీఎస్పీ

**కుప్పం,మేజర్‌న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కుప్పం డివిజన్ పరిధిలో అక్టోబర్ 31 వరకు 30 పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు డీఎస్పీ పార్థసారథి తెలిపారు.నియోజకవర్గంలోని 4 పోలీస్ స్టేషన్ల పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు. ఏవైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు ఇతరత్రా రాజకీయ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే పోలీసుల అనుమతి తప్పనిసరని తీసుకోవాలని స్పష్టం చేశారు.




## అక్రమ కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వంకు కొత్త గాదు

**బిఎన్ కండ్రిగ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైకాపా నేతలపై అక్రమ కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వం కు కొత్తేమి కాదని వైకాపా నాయకులు ఆరాణి విద్యానాథ్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలోని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసంలో ఎంపీ మిథున్ రెడ్డిని, బుచ్చినాయుడు కండ్రిగ మండల వైస్సార్సీపీ నాయకులు, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు ఆరణి విద్యానదారెడ్డి కలిశారు. తప్పుడు కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వానికి కొత్తేమీ కాదని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓట్లు ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు తొందరలోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చినాయుడుకండ్రిగ మండల వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా దుర్గామాత ఊరేగింపు

**సత్యవేడు మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలో శ్రీదుర్గామాత అమ్మవారు ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం రాత్రి తోపు నుంచి అమ్మవారు ఊరేగింపు ప్రారంభమయ్యాయి. కార్య నిర్వాహకులు, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వాహకులు మనీ,శోభ,పిఆర్ బాలాజీ,కుమార్, చంద్ర,మురళి పర్యవేక్షణలో పది రోజులుగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగింది.ఉత్సవాల తొలిరోజు దుర్గామాత అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి తోపులో ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి పట్టణంలోని భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేయడం జరిగింది. అమ్మవారిని సందర్శించిన భక్తులందరికీ నవరాత్రి ఉత్సవాల్లో ఆలయ నిర్వహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో గురువారం రాత్రి 7 గంటల సమయంలో తోపు నుంచి ప్రారంభమైన శ్రీదుర్గామాత అమ్మవారి ఊరేగింపు గాంధీ రోడ్డు,నేతాజీ రోడ్డు మీదుగా కొనసాగింది.అనంతరం అమ్మవారిని గంగలో నిమజ్జనం చేశారు.



## జీఎస్టీ తగ్గింపు పై ప్రజలందరికీ అవగాహన కలిగి ఉండాలి

### తిరుపతిలో అవగాహన ర్యాలీని నిర్వహించిన టిడిపి శ్రేణులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంపై ప్రజలందరికీ అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ తెలిపారు. శుక్రవారం తిరుపతి నగరంలో జీఎస్టీ తగ్గింపుపై అవగాహనర్యాలీని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. ఈ ర్యాలీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుండి ప్రారంభమై గాంధీ రోడ్డు మీదుగా పలు వీధులలో నిర్వహించారు. మీడియాతో సుగుణమ్మ, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చెప్పారు. ప్రజలందరూ కూడా కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను తీసుకుని అభివృద్ధి చెందుతున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలు, జీఎస్టీ లాభాలను రాష్ట్రంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ టాక్సను తగ్గించడం పట్ల ప్రజలందరూ ఎంతో హర్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ రేట్లు తగ్గడం ఎంతో వెసులుబాటు అని చెప్పారు. దీంతో రాష్ట్రంలో అమ్మకాలు జోరుగా పెరిగాయని, ఈ విధమైన నిర్ణయాన్ని ప్రధాని మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ లకు రాష్ట్ర ప్రజలందరూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ ర్యాలీలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు సూరా సుధాకర్ రెడ్డి, దంపురి భాస్కర్ యాదవ్, పుష్పావతి యాదవ్,రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చినబాబు, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుర్మార్గులను శిక్షించాలి

### రాష్ట్ర టీడీపీ ఎస్సీ విభాగం కార్యదర్శి ఆనగల్లు మునిరత్నం

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** యుగ పురుషుడు, కారణజన్ముడు,భారత రాజ్యాంగ సృష్టికర్త, అందరివాడైన అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన సంఘ విద్రోహక శక్తులను శిక్షించాలి. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను అరెస్టు చేయాలి. ఆటవిక చర్యలు చేపట్టిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలనీ రాష్ట్ర టీడిపి ఎస్సీ విభాగం కార్యదర్శి ఆనగల్లు మునిరత్నం కోరారు చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం, వెదురుకుప్పం మండలం, దేవళంపేటలో.. గురువారం రాత్రి రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం దురదృష్టకరం.ప్రపంచ మేధావిని అవమానపరుస్తూ.. ఆ మహనీయుని విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగలను గుర్తించి, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులకు కోరారు. భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి మార్గ నిర్దేశం చేసి,..

సంఘ సంస్కర్తగా,కుల నిర్మూల కోసం పోరాడటంతో పాటు దేశ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఘనతను ప్రపంచం కీర్తిస్తుంటే... , భారతీయ పౌరులమైన మనము ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడాన్ని తాను ఖండిస్తున్నట్లు చెప్పారు రాష్ట్ర టిడిపి ఎస్సీ విభాగం కార్యదర్శి ఆనగల్లు మునిరత్నం అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడాన్ని ప్రతి ఒక్కరూ తప్పు పట్టాలని,.. ఐక్యంగా ముక్తకంఠంతో ఖండించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ ఉన్నతాధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర ఎస్సీ విభాగం కార్యదర్శి ఆనగల్లు మునిరత్నం తెలియజేశారు.దేవళంపేట లోనే అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతున్న ఆనగల్లు మునిరత్నం. అంతేకాకుండా అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .

## చిత్రలేఖన దివ్యశ్రీని అభినందించిన ఆలయ కమిషనర్

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలోని పరసారత్నం కాలనీలో నివాసం ఉంటున్న భారతీయ జనతా పార్టీ రాష్ట మహిళా అధ్యక్షు రాలు బెజవాడ విజయ సాయన్య పేద మధ్యతరగతి కులానికి చెందిన మహిళా ఆమె కుమార్తె బెజవాడ దివ్యశ్రీ ఆమె మదిలో దాగి ఉన్నది చిత్రకళ . నైపుణ్యం. ఆమె ఏ దృశ్యాన్ని అయిన కళ్ళకు కట్టినట్లు కళ్ళ ముందే ఆమె చిత్ర లేఖన నైపుణ్యాన్ని ప్రదర్శించడం ఆమెకు ఆమె సాటి, ఆమెకు చిత్ర లేఖనం అంటే మక్కువ ఆమెకు సమాజంలో మంచి చిత్రకారిణిగా గుర్తింపు పొందాలని దివ్యశ్రీ తపన ఎక్కడకు వెళ్ళినా అమ్మాయి చూపంతా మంచి కళా ఖండాలను వెతకడం , వాటిని దృశ్య రూపంలో పదును పెట్టి వాటిని చిత్రించి పలువురు నుంచి ప్రసంశలు పొందడంలో గుర్తింపు లోకి వస్తుంది. ఇందులో భాగంగానే సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న శ్రీ చెంగాళమ్మ ఆలయ ప్రాంగణంలో చెంగాళ్ళమ్మ చెట్టు లో దాగి ఉన్న అమ్మణ్ణి రూపాన్ని తన కైపుణ్యంతో ఆ చెట్టును అందంగా చిత్రించి దసరా ఉత్సవాలలో బాగంగా ఆలయ సహాయ కమీషనర్ ప్రసన్న లక్ష్మికి బహూకరించి ఆమె వద్ద నుంచి ప్రశంసలు అందుకున్నారు. అంతే కాకుండా ఆమె ఆన్లైన్,ఆఫ్‌లైన్ డ్రాయింగ్ తరగతులను తీసు కుంటూ పెయిడ్ ఆర్ట్ వర్క్స్ చిత్రిస్తూ ఆర్ట్ అకాడమీ స్థాపించి ఎందరినో చిత్ర కళ కైపుణ్యాలుగా చేయాలన్నది ఆమె ఆశయం. ఆమె కళ , ప్రతి మనిషిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి జీవితంలో కొంత మంది కైన ఉపాది అవకాశాలకు తోడ్పాటునిస్తోందని ఆమె యొక్క అభియాన్ని నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధికి వెల్లడించారు.



# తిరుమలలో కన్నులపండువగా భాగ్ సవారి ఉత్సవం

**తిరుమల మేజర్‌న్యూస్:** వేంకటేశ్వరస్వామికి తిరుమలలో సంవత్సరంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది.శ్రీవారి వార్షిక బ్రహ్మోత్స వాలు పూర్తి అయిన మరుసటిరోజు "భాగ్‌సవారి" ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారు



ల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతా ళ్వారు వారు అశ్వత్థ వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపప డుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలు ని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరు నాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయమిచ్చా డు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ "భాగ్‌సవారి" ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండ పం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనం గా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో





తిరుమల చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారు లు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు దసరా కానుక కార్యక్రమంలో పాల్గొనండి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం శనివారంఆటో డ్రైవర్లకు దసరా కానుకను అందించనున్నది . ఈ కార్యక్రమం పట్టణంలోని ముడియప్ప సర్కిల్ నుండి ట్రావెల్స్ బంగ్లా వరకు ఆటోల ర్యాలీ నిర్వహించనున్నామని, బంగ్లానందుఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలు చెక్కు పంపిణీ చేస్తామని .నియోజకవర్గ ఇంచార్జ్, పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం



**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** ఆరోగ్యమే మహా భాగ్యం అని రొంపిచెర్ల ఐసీడీఎస్ సూపర్వైజర్ శిరీష తెలిపారు. శుక్రవారం రొంపిచెర్ల మండలంలోని బండకింద పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మహోత్స వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. గ్రామాల్లో గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో అందించే టీహెచ్ఆర్ ను లబ్దిదారులకు అందజేశారు. అలాగే పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలపై గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తహసీర, సుస్మిత, జహీరా అంగన్వాడీ హెల్పర్లు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ ముగ్గురు నిందితులు అరెస్ట్



**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులను తాలూకా పోలీ సులు శుక్రవారం అరెస్టు చేసినట్లు చిత్తూరు డిఎస్పి సాయినాథ్ తెలిపారు. మైనర్ బాలిక అత్యాచార కేసులో నింది తులు మహేష్, హేమంత్ ప్రసాద్, కిషోర్‌లను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. డిఎస్పి మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ మురకంబట్టు నగరవనం ఫారెస్ట్ పార్కు వద్ద మైనర్ బాలిక పై అత్యాచారం ఘటన చోటు చేస్తుందని బాధితుల చెన్నమ్మ గుడి ఫిర్యాదు మేరకు 29వ తేదీ తాలూకా పోలీస్ స్టేషన్లో ఫోక్సో చట్టంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు శుక్రవారం నిందితులను చెన్నమ్మ గుడిపల్లి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల సిగ్గుపడేలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులను జిల్లా ఎస్పీ పాత కార్యాలయం నుండి జిల్లా కోర్టు వరకు ఎలాంటి ముసుగులు వేయకుండా బహిరంగంగా రోడ్లపై నడిపించుకుంటూ నాలుగవ అదనపు కోర్టు జడ్జి షేక్ బాబాజాన్ ఎదుట హాజరు పరిచారు. ఈనెల 17వ తేదీ వరకు రిమాండ్ విధించారు. ఈ మీడియా సమావేశంలో సిఐ లు మహేశ్వర, నిత్య బాబుతో పాటు ఎస్ఐలు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన అంబేద్కర్ విగ్రహం పున ప్రతిష్టాపన

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దేవళంపేటలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన అంబే ద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని శుక్రవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ ఆవిష్క రించారు. కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, దళిత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** దేవళంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వదంతంపై జిల్లాలోని పలువురు మాట్లాడారు. దేవళంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వసంతంపై పారదర్శక విచారణ జరిపించాలని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**దుండగులను శిక్షించాలి...** అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని జీడీ నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి మరకాల కుప్పం సుధాకర్ అన్నారు.

**కుల మతాలకు అతీతంగా స్పందించాలి: కృపాలక్ష్మి...** దేవళంపేట లోని అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వదంతంపై కుల, మత, వర్గ, ప్రాంతాలకు అతీతంగా స్పందించి దోషులను కఠినంగా శిక్షించే విధంగా చూడాలన్నారు.

**అంబేద్కర్ అంటే ఎందుకంత కక్ష: డిసిసి అధ్యక్షులు పోటు గారి భాస్కర్...** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ఎందుకంత అలుసు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను కించపరచడం సమంజసం కాదన్నారు

**రాజ్యాంగ నిర్మాతకి ఇంత అవమానమా: జీడి నెల్లూరు వైఎస్ఆర్సిపి వైద్య విభాగం అధ్యక్షుడు ప్రకాష్...** దేవళంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పెట్రోల్ పోసి నిప్పంటించి అవమానించడం దారుణం అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించే వరకు పోరాటాలు కొనసాగిస్తాం.

**నిందితులను శిక్షించాలి...** దేవళంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులను కఠినంగా శిక్షించాలని వెదురుకుప్పం జడ్పిటిసి సభ్యుడు సుకుమార్,చవట గుంట సొసైటీ డైరెక్టర్ రవి, కార్వేటి నగరం మండలం తెలుగు యువత అధ్యక్షులు తోట మురళీమోహన్, జిల్లా క్రిస్టియన్ సెల్ కార్యదర్శి రజనీకాంత్, వెదురుకుప్పం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గఫూర్, వెదురుకుప్పం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమేష్ లతోపాటు పలువురు నేతలు కోరారు.

## పెద్దిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

**పెద్దిరెడ్డి కుటుంబంపై నిందలు వేయడం మానుకోవాలి**
**రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు కేసులు**

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** పెద్దిరెడ్డి కుటుంబానికి తాము అండగా ఉంటామని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం రొంపిచెర్ల మండలంలో విలేకరుల సమావే శాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. సిట్ అధికారులు సాక్ష్యాధారాలు లేకుండా ఎంపీ పైన తప్పుడు కేసులు బనాయించడం జరిగిందని అన్నారు. అయితే అయిన కడిగిన ముత్యంలా లిక్కర్ స్కాం కేసులో నుండి బయటకు వస్తారని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నది కూటమి ప్రభుత్వం, కూటమి నాయకులు అని అన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కి గత 3 రోజుల క్రితం తిరుపతికి రావడం జరిగింది. విలేకరుల సమావేశంలో ఏసీబీ కోర్టును గౌరవిస్తామన్నారు. సిట్ అధికారులు సాక్ష్యాధారాలతో కేసును చూపలేక పోయారన్నారు. అయితే టీడీపీ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కోర్టును, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అనడం సబబు కాదన్నా రు. ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తూ రాజకీయంగా ప్రజల్లో వారికి వున్న అభిమానులను చూసి ఓర్వలేక తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబా నికి కోర్టు పై, న్యాయ వ్యవస్థ పై నమ్మకం ఉందని తెలిపారు. ప్రజలను తప్పుదారి పట్టించాల్సిన అవసరం పెద్దిరెడ్డి కుటుంబానికి లేదన్నారు. ఎలాంటి తప్పు చేయక పోయిన తప్పుడు కేసులతో కూటమి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారే తప్ప, పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు ఎప్పుడూ అలా చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వరకు జైలులోనే ఉండేలా బయటకు రాకుండా చూడాలని కావాలనే తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి లిక్కర్ మాఫియా చేయలేదన్నారు. పెద్దిరెడ్డి కుటుంబంపై రెవిన్యూ కేసు, లిక్కర్ కేసులు పెట్టి కూటమి ప్రభుత్వం కక్ష పూనిందన్నారు. 2014- 2019 సంవత్సరాల్లో టీడీపీ పార్టీ అధికారంలో ఉంది ప్రయివేటు షాపు లకు ఇచ్చి మాఫియా నడిపారని అన్నారు. లిక్కర్ మాఫియా చేస్తున్నది కూటమి ప్రభుత్వం అని అన్నారు. బెల్ట్ షాప్ లు పెట్టి కూటమి నాయకులకు దోచి పెడుతున్నాదని విమర్శించారు. ప్రభుత్వం పర్మిట్ రూముల పేరుతో ఒక్కొక్క షాప్ దగ్గర రూ.5 లక్షల దోచుకుంటుంది అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చాలా రోజులుగా రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నారని అన్నారు. వైఎస్ఆర్సీపీ పార్టీ లో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఎంపీ ఉండటం, పార్టీకి అండగా ఉంటే రాష్ట్రంలో వైఎస్సార్సీపీ పుంజుకుంటుందని వారి పై తప్పుడు కేసు లు కక్ష పూరితంగా బనాయిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని పెద్దిరెడ్డి కుటుంబం పై కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ విజయ శేఖర్, రాష్ట్ర ఐటీ వింగ్ సంయుక్త కార్యదర్శి యుగంధర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు శ్రీనాథ నాయుడు, హరిక్రిష్ణా రెడ్డి, బాలాజీ, సంగం రమణ, అమరనాథ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రహమత్ సాహెబ్, మధు, రవి, రమణ, రామ్మోహన్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

